నిజం మా నైజం...!

RNI NO:TELTEL/2022/81794

# వాస్తవ తెలంగాణ

VASTHAVA TELANGANA DAILY

తెలుగు దినపత్రిక

PUBLISHED FROM: TELANGANA & ANDHRAPRADESH

www.vasthavatelangana.com | ఎడిటర్ : చింతల రామకృష్ణ | సంపుటి: 5 | సంచిక: 15 | మంగళవారం, 16 జూన్ 2026 | పేజీలు - 8 | వెల : 3/-




Political scoop



## తెలంగాణ పీసీసీ చీఫ్ మార్పుపైనా ఊహాగానాలు

- మధ్యప్రదేశ్ బీజేపీకి లీకు చేసింది ఎవరు?
- తెలంగాణలోని కీలక నేతలే లీకువీరులా
- విచారణకు ప్రత్యేక కమిటీ వేసిన హైకమాండ్
- ప్రాథమిక అంశాలను గుర్తించిన అధిష్టానం
- క్రమశిక్షణా రాహిత్యంపై రాహుల్ ఆగ్రహం
- అంతర్గత శత్రువులను క్షమించరాదని నిర్ణయం
- రాష్ట్ర మంత్రివర్గంలోనూ కదలికలకు అవకాశం
- సర్జికల్ స్ట్రైక్ ఉండబోతుందని ఢిల్లీ వర్గాల సమాచారం

6

నామినేషన్ తిరస్కరణపై రాహుల్ సీరియస్





# మీనాక్షి.. ప్రకంపనలు

## తెలంగాణ కాంగ్రెస్ ప్రక్షాళన?

తెలంగాణ కాంగ్రెస్‌లో కొంతకాలంగా అంతర్గతంగా సాగుతున్న లీకుల రాజకీయం పరాకాష్టకు చేరింది. ఏఐసీసీ వేదికగా జరిగిన ఒక అనూహ్య పరిణామం.. చివరకు తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ సారథి, టీపీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ కుర్చీకే ఎసరు పెట్టే స్థాయికి చేరడం పొలిటికల్ సర్కిల్స్‌లో పెను సంచలనంగా మారింది. కాంగ్రెస్ అగ్రనేత, లోక్‌సభ ప్రతిపక్ష నాయకుడు రాహుల్ గాంధీ స్వయంగా ఎంపిక చేసి బరిలోకి దించిన మీనాక్షి నటరాజన్ రాజ్యసభ నామినేషన్ తిరస్కరణకు గురికావడం వెనుక.. తెలంగాణ కాంగ్రెస్‌కు చెందిన కీలక నేతలే వెన్నుపోటుకు పాల్పడ్డారనే పక్కా ఆధారాలు ఢిల్లీ పెద్దలకు చిక్కాయి. ఈ తీవ్రమైన క్రమశిక్షణా రాహిత్యంపై రాహుల్ గాంధీ అత్యంత ఆగ్రహంతో ఉన్నట్లు తెలుస్తోంది.

# బడులకు వేళాయే!



**హైదరాబాద్: వాస్తవ తెలంగాణ** రాష్ట్రంలోని బడులు తెరుచుకునేందుకు వేళైంది. 52 రోజుల వేసవి సెలవుల అనంతరం నేటి నుంచి పాఠశాలలు పునః ప్రారంభం కానున్నాయి. ఇప్పటి వరకు రాష్ట్రంలోని ప్రభుత్వ, స్థానిక సంస్థల పాఠశాలల్లో మధ్యాహ్న భోజన పథకం కొనసాగుతుండగా.. ఈ ఏడాది నుంచి విద్యార్థులకు ఉదయం పూట అల్పాహారం(బ్రేక్‌ఫాస్ట్)తోపాటు పాలు కూడా అందించనున్నారు. రాష్ట్రంలోని ప్రభుత్వ, స్థానిక సంస్థలు, కేజీబీవీలు, మోడల్ స్కూల్స్, యూఆర్‌ఎస్‌లతోపాటు ప్రయివేటు, కార్పొరేట్ పాఠశాలలకు కూడా వేసవి సెలవులు కొనసాగాయి. 2025-26 విద్యా సంవత్సరానికి సంబంధించిన వేసవి సెలవులు ఏప్రిల్ 24 నుంచి ప్రారంభమై జూన్ 11 వరకు కొనసాగనున్నట్లు 2025-26 విద్యా సంవత్సరం అకడమిక్ క్యాలెండర్‌లోనే ప్రకటించారు. 49 రోజుల వేసవి సెలవుల అనంతరం పాఠశాలలు జూన్ 12న పునః ప్రారంభమవుతాయని అందులో తెలిపారు. ఆ ప్రకారంగా 2026-27 విద్యా సంవత్సరం ఈ నెల 12 నుంచి ప్రారంభం కావాల్సి ఉండగా.. ప్రభుత్వానికి అందిన విజ్ఞప్తుల మేరకు పాఠశాలలను ఈనెల 15 నుంచి పునః ప్రారంభించాలని నిర్ణయించారు. ఆ మేరకు పాఠశాల విద్యాశాఖ డైరెక్టర్ నవీన్ నికోలస్ ఈ నెల 7న ఉత్తర్వులు జారీ చేశారు. ఈ నెల 13 రెండో శనివారం, 14 ఆదివారం ఉన్నందున అన్ని ప్రభుత్వ, ప్రయివేట్ పాఠశాలలను ఈ నెల12కు బదులుగా 15న తిరిగి తెరవాలని నిర్ణయించినట్టు ఉత్తర్వుల్లో పేర్కొన్నారు. పాఠశాలల పునఃప్రారంభం వాయిదా పడటం వల్ల కోల్పోయిన విద్యా సమయాన్ని భర్తీ చేయడానికి 2026-27 విద్యా క్యాలెండర్ ప్రకారం నిర్ణయించిన బోధనా దినాలను ఖచ్చితంగా పాటించేలా చూసేందుకు, పాఠశాల విద్యా శాఖ పరిధిలోని అన్ని ప్రభుత్వ, ప్రయివేట్ పాఠశాలలకు జులై నెల రెండో శనివారాన్ని సాధారణ పనిదినంగా పరిగణించాలని నిర్ణయించినట్టు డైరెక్టర్ ప్రకటించారు. రాష్ట్రంలో 24,672 ప్రభుత్వ పాఠశాలలుండగా.. సుమారు 11వేల వరకు ప్రయివేటు పాఠశాలలున్నాయి. ఆయా పాఠశాలలన్నీ సోమవారం పున:ప్రారంభం కానున్నాయి.

# హైదరాబాద్ జ్ఞాపకాల ప్రవాహం 'మూసీ'



**హైదరాబాద్: వాస్తవ తెలంగాణ** ఏదైనా ఒక నగరం కొన్ని సంస్థలను నిర్మిస్తే, మరికొన్ని సంస్థలు ఆ నగర ఆత్మను నిర్మిస్తాయని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క అన్నారు. సాలార్ జంగ్ మ్యూజియం హైదరాబాద్ ఆత్మకు ప్రతిరూపమని ఆయన వ్యాఖ్యానించారు. ఆదివారం హైదరాబాద్‌లోని సాలార్ జంగ్ మ్యూజియం 75వ వసంతాల వేడుకలతోపాటు, మీర్ యూసుఫ్ అలీఖాన్ (సలార్ జంగ్-3) 137వ జయంతి ఉత్సవాల్లో డిప్యూటీ సీఎం పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ?ప్రపంచాన్ని ఒడిసిపట్టిన మహోన్నత వ్యక్తి సాలార్ జంగ్-3 అని గుర్తు చేశారు. 'సాధారణంగా మనం మన కళ్ళజోడు, మొబైల్ ఫోన్, కార్ కీస్ లాంటి చిన్న వస్తువులనే మర్చిపోతుంటాం. కానీ సాలార్ జంగ్-3 ఏకంగా ప్రపంచ నాగరికతలనే భద్రపరిచారు. 43 వేల కళాఖండాలను సేకరించారు. అదీ కళలపై ఆయనకున్న అపారమైన భక్తి. ప్రపంచంలోని అరుదైన సౌందర్యాన్ని, చరిత్రను తన సొంత నిధుల నుంచి సేకరించారు. వాటన్నింటినీ ప్రజల ఆస్తిగా మార్చారు. ఈ మ్యూజియంలో హిందువుల కాంస్య విగ్రహాలు, పవిత్ర ఖురాన్ ప్రతిమలు, క్రైస్తవ మడోన్నా శిల్పాలు, బౌద్ధ కళాఖండాలు ఒకే చోట కొలువై ఉన్నాయి. విష్ణుమూర్తి దశావతారాలు, ఖురాన్ శ్లోకాలు కలిసి ఉన్న ఆచార వస్తువులు ఇక్కడి ప్రత్యేకత. ఇది లౌకికత్వానికి సజీవ సాక్ష్యం. 2

# ప్రభుత్వ బడుల్లో బ్రేక్‌ఫాస్ట్ పథకం ప్రారంభించిన మంత్రి పొన్నం

**హైదరాబాద్: వాస్తవ తెలంగాణ** తెలంగాణలోని ప్రభుత్వ పాఠశాలల్లో అల్పాహార పథకం ప్రారంభమైంది. హైదరాబాద్‌లోని రాజ్‌భవన్ బడిలో బ్రేక్‌ఫాస్ట్ కార్యక్రమాన్ని మంత్రి పొన్నం ప్రభాకర్ ప్రారంభించారు. ఉపాధ్యాయులు, సిబ్బంది.. అక్కడి విద్యార్థులకు అల్పాహారం వడ్డించారు. ఈ పథకంతో రాష్ట్రంలో 1.44 లక్షల మంది విద్యార్థులకు ప్రయోజనం చేకూరనుంది.



# సింగరేణి ప్రజల ప్రేమతోనే టీఆర్ఎస్ జెండా ఎగరేస్తాం

- ఈ గడ్డ మీది నుంచే తెలంగాణ రక్షణ సేన రాజకీయం
- కాంగ్రెస్ పార్టీ అవినీతి వల్లే సింగరేణి నష్టపోతోంది
- సంస్థను ప్రైవేట్ పరం చేసే కుట్ర చేస్తున్నారు
- గుంటనక్క మాయలో కిషన్ రెడ్డి పడ్డారని ఫైర్

4



# మెట్రోపై.. కుట్రలు!

## కేటీఆర్, కిషన్ రెడ్డి డ్రామాలు

- విస్తరణకు సైంధవుల్లా అడ్డుపడుతున్నారు
- ₹13 వేల కోట్లకుపైగా రుణాన్ని నిలిపేసిన కిషన్ రెడ్డి
- కేటీఆర్ వెనుక ఉండి ఆడిస్తున్నారు
- కేసీఆర్ వల్లే మెట్రోకి ₹7 వేల కోట్ల నష్టం
- ప్రజావసరాలకు అనుగుణంగా మెట్రో నిర్మాణం జరగలేదు
- ఇప్పటికైనా కిషన్ రెడ్డి సహకరించాలన్న రేవంత్

4

మెట్రోను ఆపడానికి కేంద్రమంత్రి కిషన్ రెడ్డి, బీఆర్ఎస్ నేత కేటీఆర్ కుట్రలు చేస్తున్నారని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆరోపించారు. మెట్రో ఫేజ్ 2 పనులకు కేంద్రంతో మిలాఖత్ అయిన కిషన్ రెడ్డి ఆ పనులు ఆపడమే కాకుండా.. ప్రాజెక్టుకు రావాలసిన రుణాన్ని అడ్డుకున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. హైదరాబాద్‌లో సోమవారం మీడియాతో మాట్లాడుతూ.. హైదరాబాద్‌ను విశ్వనగరం అని చెప్పుకుంటున్నామన, అంతర్జాతీయ ప్రమాణాలతో రవాణా సౌకర్యం ఉండాలన్నారు. ఉమ్మడి రాష్ట్రంలోనే హైదరాబాద్ అభివృద్ధికి కృషి చేశారని తెలిపారు. కాంగ్రెస్ హయాంలోనే మెట్రో పనులు ప్రారంభమయ్యాయని. ₹15వేల కోట్లతో పనులను ప్రారంభించినట్లు చెప్పారు. కేసీఆర్ హయాంలో మెట్రో నిర్మాణంలో నిర్లక్ష్యం వహించారని రేవంత్ విమర్శించారు. సొంత ఆస్తులు పెంచుకోవాలనే గత పాలకులు ఆలోచించారని.. కేసీఆర్ తీరు వల్లే మెట్రో విస్తరణ ఆలస్యమైందని ఆరోపించారు.

_ వాస్తవ తెలంగాణ

# హైదరాబాద్ జ్ఞాపకాల ప్రవాహం 'మూసీ'

(మొదటిపేజీ తరువాయి)
ఇదే దక్కన్ గంగా-జమునా తెహజీబ్' అని గుర్తు చేశారు. మ్యూజియం పక్కనే ప్రవహించే మూసీ నది అంటే హైదరాబాద్ జ్ఞాపకాల ప్రవాహం అని అన్నారు. ఎన్నో ఏండ్లుగా నిర్లక్ష్యానికి గురైన మూసీ నదిని ప్రక్షాళన చేసి, లండన్ లోని థేమ్స్, పారిస్ లోని సీన్ నది తరహాలో అంతర్జాతీయ స్థాయి రివర్ ఫ్రంట్‌గా మార్చేందుకు తెలంగాణ ప్రభుత్వం కట్టుబడి ఉందని తెలిపారు. సాలార్ జంగ్ మ్యూజియం కేవలం ఒక ఒంటరి భవనంగా కాకుండా అభివృద్ధి చెందిన మూసీ రివర్ ఫ్రంట్‌కు ఒక సాంస్కృతిక కిరీటంగా మారబోతోందన్నారు. పర్యాటకులు నది గుండా ప్రయాణిస్తూ, ఇక్కడి వారసత్వ వీధుల్లో నడుస్తూ, చారిత్రక కళాఖండాలను వీక్షించేలా ఒక అద్భుతమైన ప్రణాళికను సిద్ధం చేస్తున్నామని తెలిపారు. ?హైదరాబాద్ అంటే కేవలం చార్మినార్ మాత్రమే కాదు.. సైబర్ టవర్స్ నగరం కూడా అన్నారు. క్వాంటం కంప్యూటింగ్ అంతే వేగంగా ఎదుగుతోందన్నారు. బిర్యానీతోపాటు బయోటెక్నాలజీ, ఐటీ, ఫార్మా రంగాల్లో గ్లోబల్ పవర్‌హౌస్‌గా ఉన్నామని తెలిపారు. చార్మినార్, గోల్కొండ, కుతుబ్ షాహీ సమాధులు, చౌమహల్లా, ఫలక్‌నుమా ప్యాలెస్‌లతో కూడిన ఓల్డ్ సిటీ హెరిటేజ్ సర్క్యూట్‌ను సలార్ జంగ్ మ్యూజియంతో అనుసంధానిస్తామన్నారు. మెరుగైన రవాణా సౌకర్యాలు, నైట్ టూరిజం, తెలుగు, ఉర్దూ, హిందీ, ఇంగ్లీష్ భాషల్లో గైడెడ్ వాక్స్ ఏర్పాటు చేస్తామని తెలిపారు. వారసత్వం అనేది కేవలం గర్వపడటానికే కాదు.. స్థానిక గైడ్‌లు, కళాకారులు, హోటళ్లు, రవాణా రంగాల ద్వారా వేలాది మందికి జీవనోపాధి కల్పించడానికి ఉపయోగపడాలని చెప్పారు. ఆదిలాబాద్ నుంచి ఖమ్మం, కరీంనగర్, మహబూబ్‌నగర్, నల్లగొండ, వరంగల్ వరకు ప్రతి విద్యార్థి ఈ మ్యూజియాన్ని సందర్శించి 'ఇది నా ఆస్తి'అనే ఆత్మవిశ్వాసాన్ని పొందాలన్నారు. మ్యూజియం అనేది నిశ్శబ్దంగా ఉండే ప్రదేశం కాకూడదన్నారు. మ్యూజియం అనేది ప్రశ్నలతో సజీవంగా ఉండాలి. ఇందుకోసం పాఠశాలలు, విశ్వవిద్యాలయాలతో ప్రత్యేక భాగస్వామ్యం కుదుర్చుకుంటామని చెప్పారు. హైదరాబాద్‌కు ఐటీ, బిజినెస్ పనుల మీద వచ్చే గ్లోబల్ ఇన్వెస్టర్లు కేవలం బోర్డ్‌రూమ్‌లకే పరిమితం కాకుండా.. కనీసం ఒక రోజు సాలార్ జంగ్ మ్యూజియాన్ని సందర్శించి, చార్మినార్ వద్ద ఇరానీ చాయ్ తాగి ఇక్కడి సంస్కృతిని ఆస్వాదించాలని సూచించారు. మన బిర్యానీ, హలీమ్, చాయ్ కేవలం ఆహార పదార్థాలు కావు.. తెలంగాణ సాంస్కృతిక ఆర్థిక వ్యవస్థకు మూలస్థంభాలన్నారు, ?ఈ 75 ఏండ్ల ప్రయాణంలో మ్యూజియాన్ని కాపాడుకుంటూ వస్తున్న క్యూరేటర్లు, కన్సర్వేటర్లు, సెక్యూరిటీ, క్లీనర్లు, అడ్మినిస్ట్రేటివ్ స్టాఫ్ కు డిప్యూటీ సీఎం కృతజ్ఞతలు తెలిపారు.ఏదైనా ఒక నగరం కొన్ని సంస్థలను నిర్మిస్తే, మరికొన్ని సంస్థలు ఆ నగర ఆత్మను నిర్మిస్తాయని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క అన్నారు. సాలార్ జంగ్ మ్యూజియం హైదరాబాద్ ఆత్మకు ప్రతిరూపమని ఆయన వ్యాఖ్యానించారు. ఆదివారం హైదరాబాద్‌లోని సాలార్ జంగ్ మ్యూజియం 75వ వసంతాల వేడుకలతోపాటు, మీర్ యూసుఫ్ అలీఖాన్ (సలార్ జంగ్-3) 137వ జయంతి ఉత్సవాల్లో డిప్యూటీ సీఎం పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ?ప్రపంచాన్ని ఒడిసిపట్టిన మహోన్నత వ్యక్తి సాలార్ జంగ్-3 అని గుర్తు చేశారు. 'సాధారణంగా మనం మన కళ్ళజోడు, మొబైల్ ఫోన్, కార్ కీస్ లాంటి చిన్న వస్తువులనే మర్చిపోతుంటాం. కానీ సాలార్ జంగ్-3 ఏకంగా ప్రపంచ నాగరికతలనే భద్రపరిచారు. 43 వేల కళాఖండాలను సేకరించారు. అదీ కళలపై ఆయనకున్న అపారమైన భక్తి. ప్రపంచంలోని అరుదైన సౌందర్యాన్ని, చరిత్రను తన సొంత నిధుల నుంచి సేకరించారు. వాటన్నింటినీ ప్రజల ఆస్తిగా మార్చారు. ఈ మ్యూజియంలో హిందువుల కాంస్య విగ్రహాలు, పవిత్ర ఖురాన్ ప్రతిమలు, క్రైస్తవ మడోన్నా శిల్పాలు, బౌద్ధ కళాఖండాలు ఒకే చోట కొలువై ఉన్నాయి. విష్ణుమూర్తి దశావతారాలు, ఖురాన్ శ్లోకాలు కలిసి ఉన్న ఆచార వస్తువులు ఇక్కడి ప్రత్యేకత. ఇది లౌకికత్వానికి సజీవ సాక్ష్యం.ఇదే దక్కన్ గంగా-జమునా తెహజీబ్' అని గుర్తు చేశారు. మ్యూజియం పక్కనే ప్రవహించే మూసీ నది అంటే హైదరాబాద్ జ్ఞాపకాల ప్రవాహం అని అన్నారు. ఎన్నో ఏండ్లుగా నిర్లక్ష్యానికి గురైన మూసీ నదిని ప్రక్షాళన చేసి, లండన్ లోని థేమ్స్, పారిస్ లోని సీన్ నది తరహాలో అంతర్జాతీయ స్థాయి రివర్ ఫ్రంట్‌గా మార్చేందుకు తెలంగాణ ప్రభుత్వం కట్టుబడి ఉందని తెలిపారు. సాలార్ జంగ్ మ్యూజియం కేవలం ఒక ఒంటరి భవనంగా కాకుండా అభివృద్ధి చెందిన మూసీ రివర్ ఫ్రంట్‌కు ఒక సాంస్కృతిక కిరీటంగా మారబోతోందన్నారు. పర్యాటకులు నది గుండా ప్రయాణిస్తూ, ఇక్కడి వారసత్వ వీధుల్లో నడుస్తూ, చారిత్రక కళాఖండాలను వీక్షించేలా ఒక అద్భుతమైన ప్రణాళికను సిద్ధం చేస్తున్నామని తెలిపారు. ?హైదరాబాద్ అంటే కేవలం చార్మినార్ మాత్రమే కాదు.. సైబర్ టవర్స్ నగరం కూడా అన్నారు. క్వాంటం కంప్యూటింగ్ అంతే వేగంగా ఎదుగుతోందన్నారు. బిర్యానీతోపాటు బయోటెక్నాలజీ, ఐటీ, ఫార్మా రంగాల్లో గ్లోబల్ పవర్‌హౌస్‌గా ఉన్నామని తెలిపారు. ?చార్మినార్, గోల్కొండ, కుతుబ్ షాహీ సమాధులు, చౌమహల్లా, ఫలక్‌నుమా ప్యాలెస్‌లతో కూడిన ఓల్డ్ సిటీ హెరిటేజ్ సర్క్యూట్‌ను సలార్ జంగ్ మ్యూజియంతో అనుసంధానిస్తామన్నారు. మెరుగైన రవాణా సౌకర్యాలు, నైట్ టూరిజం, తెలుగు, ఉర్దూ, హిందీ, ఇంగ్లీష్ భాషల్లో గైడెడ్ వాక్స్ ఏర్పాటు చేస్తామని తెలిపారు. వారసత్వం అనేది కేవలం గర్వపడటానికే కాదు.. స్థానిక గైడ్‌లు, కళాకారులు, హోటళ్లు, రవాణా రంగాల ద్వారా వేలాది మందికి జీవనోపాధి కల్పించడానికి ఉపయోగపడాలని చెప్పారు. ఆదిలాబాద్ నుంచి ఖమ్మం, కరీంనగర్, మహబూబ్‌నగర్, నల్లగొండ, వరంగల్ వరకు ప్రతి విద్యార్థి ఈ మ్యూజియాన్ని సందర్శించి 'ఇది నా ఆస్తి'అనే ఆత్మవిశ్వాసాన్ని పొందాలన్నారు. మ్యూజియం అనేది నిశ్శబ్దంగా ఉండే ప్రదేశం కాకూడదన్నారు. మ్యూజియం అనేది ప్రశ్నలతో సజీవంగా ఉండాలి. ఇందుకోసం పాఠశాలలు, విశ్వవిద్యాలయాలతో ప్రత్యేక భాగస్వామ్యం కుదుర్చుకుంటామని చెప్పారు. హైదరాబాద్‌కు ఐటీ, బిజినెస్ పనుల మీద వచ్చే గ్లోబల్ ఇన్వెస్టర్లు కేవలం బోర్డ్‌రూమ్‌లకే పరిమితం కాకుండా.. కనీసం ఒక రోజు సాలార్ జంగ్ మ్యూజియాన్ని సందర్శించి, చార్మినార్ వద్ద ఇరానీ చాయ్ తాగి ఇక్కడి సంస్కృతిని ఆస్వాదించాలని సూచించారు. మన బిర్యానీ, హలీమ్, చాయ్ కేవలం ఆహార పదార్థాలు కావు.. తెలంగాణ సాంస్కృతిక ఆర్థిక వ్యవస్థకు మూలస్థంభాలన్నారు, ?ఈ 75 ఏండ్ల ప్రయాణంలో మ్యూజియాన్ని కాపాడుకుంటూ వస్తున్న క్యూరేటర్లు, కన్సర్వేటర్లు, సెక్యూరిటీ, క్లీనర్లు, అడ్మినిస్ట్రేటివ్ స్టాఫ్ కు డిప్యూటీ సీఎం కృతజ్ఞతలు తెలిపారు.

# పేరుకే కీసర సర్కిల్.. స్మశాన వాటికలో కనీస వసతుల లేమి...

**ప్రజావాణి లో దరఖాస్తు..కీసర మాజీ వార్డ్ సభ్యులు తుడుం శ్రీనివాస్**



**కీసర సర్కిల్ వాస్తవ తెలంగాణ న్యూస్/** మేడ్చేల్ జిల్లా కీసర మండలం కీసర డివిజన్-1 పరిధిలోని కీసర గ్రామ ఎస్సీ స్మశాన వాటికలో మౌలిక సదుపాయాల కల్పన కోసం గ్రామపంచాయతీ మాజీ వార్డు సభ్యులు తుడుం శ్రీనివాస్ మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా కలెక్టర్‌కు ప్రజావాణి కార్యక్రమంలో మరోసారి వినతి పత్రం సమర్పించారు. స్మశాన వాటికలో అసంపూర్తిగా ఉన్న స్నానాల గదులను పూర్తి చేయడంతో పాటు మహిళలు, ప్రజలు గౌరవప్రదంగా వినియోగించుకునే విధంగా సదుపాయాలు కల్పించాలని కోరారు. అలాగే పచ్చదనం కోసం మొక్కలు నాటడం, వాటి సంరక్షణకు చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. అంత్యక్రియలకు వచ్చే ప్రజల కోసం వేయిటింగ్ రూమ్, తాగునీరు, డ్రైనేజీ, శానిటేషన్ వంటి ప్రాథమిక సౌకర్యాలు ఏర్పాటు చేయాలని, విద్యుత్ సౌకర్యం లేక ఇబ్బందులు ఎదురవుతున్న నేపథ్యంలో హైమాస్ట్ లైట్లు వెంటనే ఏర్పాటు చేయాలని కోరారు. గత మూడు నెలలుగా అధికారుల దృష్టికి సమస్యలను తీసుకెళ్లినా పరిష్కారం కాలేదని పేర్కొంటూ, అధికారులు స్మశాన వాటికను పరిశీలించి వెంటనే మౌలిక సదుపాయాలు కల్పించాలని తుడుం శ్రీనివాస్ డిమాండ్ చేశారు.

# చర్లపల్లి డివిజన్ లో పర్యటించినా ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి --పాల్గొన్నా నెమురీ మహేష్ బాబు



**కాప్రా మండలం వాస్తవ తెలంగాణ న్యూస్/** మేడ్చల్ జిల్లా కాప్ర మండలం చర్లపల్లి డివిజన్‌కు చెందిన పలు కాలనీలలో ఎన్నో సంవత్సరాలుగా అండర్ గ్రౌండ్ డ్రైనేజీ వ్యవస్థ లేకపోవడంతో వర్షాకాలంలో మురుగునీరు బయటకు వెళ్లక ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఈ సమస్యను శాశ్వతంగా పరిష్కరించేందుకు ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి ప్రత్యేక చొరవ తీసుకుని అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పనులకు నిధులు మంజూరు చేయించడంతో పాటు టెండర్ ప్రక్రియను కూడా పూర్తి చేయించారు.ఈ పనులు వేగంగా ప్రారంభమై సజావుగా కొనసాగేందుకు అవసరమైన సహకారం అందించాలని కోరుతూ ఘట్కేసర్ పరిధిలోని రాంపల్లి పర్యటించి అక్కడి సమస్య పరిష్కారానికి కృషి చేయడం జరిగింది. డి సి వాణి తో మాట్లాడడం జరిగింది.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, చర్లపల్లి డివిజన్ ప్రజలు చాలా కాలంగా ఎదురుచూస్తున్న డ్రైనేజీ సమస్యకు త్వరలోనే శాశ్వత పరిష్కారం లభిస్తుందని, పనుల అమలులో అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేసి ప్రజలకు మెరుగైన మౌలిక సదుపాయాలు అందించాలని కోరారు.ప్రజల సంక్షేమం, ప్రాంత అభివృద్ధే తమ లక్ష్యమని, చర్లపల్లి డివిజన్‌లో మౌలిక వసతుల అభివృద్ధికి నిరంతరం కృషి కొనసాగిస్తామని ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి తెలిపారు.ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు తెల్ల శ్రీధర్, బి అర్ ఎస్ పార్టీ నాయకులు మహేష్ గౌడ్ ,కాలనీ వాసులు సి.హెచ్. సురేందర్ రెడ్డి కె. కృష్ణా రెడ్డి డి. భూమ్ రెడ్డి -- అధ్యక్షులు సి.హెచ్. వెంకట్రాం రెడ్డి -- కార్యదర్శి వి. జీవన్ రెడ్డి -- కోశాధికారి బి. సుదర్శన్ -- ఉపాధ్యక్షులు సి.హెచ్. శ్రీనివాస్ రెడ్డి పి. పవన్ కుమార్ రెడ్డి కె. సాయినాథ్ రెడ్డి బి అర్ ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# రోటరీ క్లబ్ ఆఫ్ మంజీరా ద్వారా డైనింగ్ హాల్ ప్రారంభం







**సదాశివపేట వాస్తు తెలంగాణ న్యూస్** సంగారెడ్డి జిల్లా లోద్వారా కంది మండలంలోని లక్ష్మీ నగర్ ప్రాథమిక పాఠశాలలో డైనింగ్ హాల్ను కంది మండల విద్యాధికారి జోగప్ప రోటరీ క్లబ్ అధ్యక్షులు కిషన్ చేతులమీదుగా ప్రారంభించారు. కాబోయే కార్యదర్శి కమలాకర్ రాజు లక్ష ఇరవై వేల విరాళం అందించారు ఈ సందర్భంగా రోటరీ క్లబ్ ఆఫ్ మంజీర సేవలను మండల విద్యాధికారి జోగప్ప అభినందించారు సమాజ సేవలో రోటరీ క్లబ్ ఎల్లప్పుడు ముందుంటుందని ఆయన తెలిపారు రోటి క్లబ్ చేస్తున్న సేవలను అధ్యక్షులు కిషన్ వివరించారు పేద విద్యార్థులకు సేవలు అందించడానికి రోటరీ క్లబ్ ఎప్పుడు ముందుంటుందని ఆయన తెలిపారు ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు నీలావతి కంది గ్రామ సర్పంచ్ చిన్నస్థాయి శ్రీరామ్ వార్డు సభ్యులు తయ్యాప్ గౌస్ రోటరీ సభ్యులు విశ్రాంత మండల విద్యాధికారి డి. అంజయ్య దశరథ్ వెంకటగౌడ్ ధనక్సింగ్ రమేష్ గౌడ్ ఉపాధ్యాయులు కామృద్దిన్ ప్రమీల భాయ్ చంద్రమోహన్ మరియు తదితరులు పాల్గొన్నారు డి అంజయ్య విశ్రాంత మండల విద్యాధికారి.

# 20 ఏళ్లు సర్వీస్ చేసినా మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకం లో ఫీల్డ్ అసిస్టెంట్లకు రెగ్యులర్ హామీ లేదు

**మేనిఫెస్టో హామీ అటకెక్కింది - ఒకే గొడుగు కింద వివక్ష**

**సిద్దిపేట జిల్లా ఫీల్డ్ అసిస్టెంట్ల అధ్యక్షుడు స్కైలాబ్**



**గజ్వేల్ నియోజకవర్గం వాస్తవ తెలంగాణ న్యూస్/** మేడ్చల్ జిల్లా గజ్వేల్ నియోజకవర్గం మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంలో గత 20 సంవత్సరాలుగా ఫీల్డ్ అసిస్టెంట్లుగా పనిచేస్తున్న ప్రభుత్వ ఉద్యోగులుగా ప్రభుత్వం గుర్తించడం లేదని ఉద్యోగులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.పథకం మొదటి నుంచి పనిచేస్తూ, పల్లెల అభివృద్ధికి కీలకంగా వ్యవహరిస్తున్న ఫీల్డ్ అసిస్టెంట్లను ప్రభుత్వం ఇప్పటివరకు రెగ్యులర్ చేయలేదు. ఒకే గొడుగు కింద పనిచేసే ఐకెపి సిబ్బందికి మాత్రం పే స్కేలు అమలు చేసి అన్ని రకాల ప్రయోజనాలు కల్పిస్తుండడం విచారకరమని ఉద్యోగులు పేర్కొన్నారు.''ఒకే గొడుగు కింద పనిచేస్తున్నా మమ్మల్ని మాత్రం తాత్కాలిక ఉద్యోగులుగానే చూస్తూ నెలకు రూ. 12,370 రూపాయలు మాత్రమే చెల్లిస్తున్నారు. ప్రభుత్వం ఉపాధి హామీ ఉద్యోగులను రెగ్యులర్ చేస్తామని ఎన్నికల సమయంలో మేనిఫెస్టోలో పొందుపరిచి మూడు సంవత్సరాలు అయినా మా గురించి పట్టించుకోవడం లేదని,ప్రభుత్వం ప్రవేశపెట్టిన ప్రతి పథకంలో భాగస్వాములమై పనిచేస్తున్నా మమ్మల్ని గుర్తించడం లేదు" అని ఫీల్డ్ అసిస్టెంట్లు వాపోతున్నారు.గ్రామపంచాయతీలో జరిగే వనమహోత్సవం (హరితహారం),ఇందిరమ్మ ఇళ్లు, మరుగుదొడ్లు, స్వచ్ఛభారత్,ఇంకుడు గుంతలు, వైకుంఠధామాలు, గ్రామనర్సరీ పనులు,మట్టి రోడ్లు,పశువులు-గొర్రెల పాకలు,జలసంచయ్- జలభగీరథ వంటి వివిధ రకాల పనుల్లో 20 ఏళ్లుగా గ్రామాభివృద్ధిలో కీలక పాత్ర పోషిస్తున్నామని వారు తెలిపారు.తమ సర్వీసును పరిగణలోకి తీసుకుని ఫీల్డ్ అసిస్టెంట్లను కూడా రెగ్యులర్ చేయాలని, అప్పటివరకు కనీస వేతనాలు,ఉద్యోగ భద్రత కల్పించాలని వారు కోరుతున్నారు.

# శంకర్ పల్లి మండలం చందిప్ప ప్రభుత్వ పాఠశాలను పరిశీలించిన ఎంపీడీవో వి. ప్రవీణ్ కుమార్..






**శంకర్ పల్లి; వాస్తవ తెలంగాణ న్యూస్;** శంకర్ పల్లి మండల ప్రజా పరిషత్ అధికారి వి. ప్రవీణ్ కుమార్ సోమవారం మండలంలోని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలను సందర్శించి తనిఖీలు నిర్వహించారు. ఉపాధ్యాయుల ఉపాధ్యాయుల హాజరు పట్టికను పరిశీలించారు. పాఠశాలల పరిశుభ్రతపై ఉపాధ్యాయులు శ్రద్ధ వహించాలని సూచించారు. చందిప్ప గ్రామపంచాయతీ కార్యాలయాన్ని సందర్శించారు. అలాగే ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ మల్లికార్జున్, హౌసింగ్ ఏఈ లావణ్య, గ్రామపంచాయతీ కార్యదర్శి నవీన్ రెడ్డి, పాఠశాల ప్రధానోపాధ్యాయులు పాల్గొన్నారు.

# ఇంకుడు గుంతలను పునరుద్ధరించండి జోనల్ కమిషనర్ కి పర్యావరణ ప్రేమికుడు రవీందర్ కాలనీ వాసులు విజ్ఞప్తి









**సూరారం, వాస్తవ తెలంగాణ న్యూస్:** గతంలో తీసినటువంటి ఇంకుడు గుంతలను పునరుద్ధరించాలని, ఇంకుడు గుంతలు తీయకపోతే భవిష్యత్తులో 3 వేలఅడుగుల బోరువేసిన మూడు చుక్కల నీరు రావని తెలియజేయడం జరిగింది, ఎక్కడ చూసినా సిసి రోడ్లు, కాలికి మట్టి పంటని పరిస్థితి, మున్సిపాలిటీగా ఉన్నప్పుడు వందలాది ఇంకుడు గుంతలు తీయడం జరిగిందని,అందులో భాగంగా సూరారం కాలనీ రామ్ లీలా మైదాన్ ఎదురుగా భారీ ఇంకుడు గుంతలు తీయడం జరిగిందని,వాటిపై మట్టి పోసినారు,వాటిని తొలగించండి ఇలాంటి ఇంకుడు గుంతలు సర్కిల్ పరిధిలో చాలా ఉన్నాయి వాటిని పరిశీలించి పునరుద్ధరించాలని జోనల్ కమిషనర్ కి పర్యావరణ ప్రేమికుడు రవీందర్ కాలనీ వాసులు విజ్ఞప్తి చేయడం జరిగింది,.

ఇంకుడు గుంతలు లేని అపార్ట్మెంట్లపై కఠిన చర్యలు తీసుకోవాలని, వర్షం పడ్డప్పుడు ఒక్క చుక్క నీరు కూడా బయట రాకుండా అపార్ట్మెంట్ వారు చర్యలు తీసుకునే విధంగా వారికి అవగాహన కల్పించాలి, వారికి మెట్రో వాటర్ కనెక్షన్ కట్ చేయాలని సూచించడం జరిగింది మరియు వారాంతపు సంతలలో ఫంక్షన్ హాల్లో హోటళ్లలో నాణ్యతలేని ప్లాస్టిక్ కవర్లు మరియు ప్లాస్టిక్ తో తయారైన ఇస్తరాకులు, వాడకుండా ఫంక్షనల్స్ కి నోటీసులు ఇవ్వాలని,

గాజుల రామారశీసర్కిల్ కమిషనర్ కు కూడా వినతిపత్రం ఇవ్వడం జరిగింది, జోనల్ కమిషనర్, మరియు గాజుల రామారం,ఉప కమిషనర్ స్పందిస్తూ వెంటనే ఫంక్షన్ హాల్ వారికి నోటీసులు ఇస్తామని నాణ్యతలేని ప్లాస్టిక్, కవర్లు, ఇస్తరాలను నివారిస్తామ ని హామీ ఇవ్వడం జరిగింది,ఈ కార్యక్రమంలో ఎండి అఖిల్, భాషా భాయ్, అనీఫ్, విక్రమ్ రెడ్డి,తిరుమల కాలనీ అధ్యక్షులు కార్యదర్శి మొదలగువారు పాల్గొన్నారు,

## ఆర్టిఈ-2009.యాక్ట్ అమలు ఎక్కడా.. ప్రైవేట్ సంస్థల్లో 25% శాతం ఉచిత విద్యా అమలు చేయాలి

### కార్పొరేట్ విద్యాసంస్థల ఫీజుల దోపిడీపై చర్యలు తీసుకోవాలి -- జేఏసీ డిమాండ్




**కాప్రా మండలం వాస్తవ తెలంగాణ న్యూస్/** మేడ్చల్ జిల్లా కాప్ర మండలం సోమాజిగూడలోని హైదరాబాద్ ప్రెస్ క్లబ్‌లో కార్పొరేట్ విద్య నియంత్రణ జేఏసీ ఆధ్వర్యంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో రాష్ట్రంలో ప్రైవేట్, కార్పొరేట్ విద్యాసంస్థల ఫీజులను నియంత్రించేందుకు ప్రత్యేక చట్టాన్ని తీసుకురావాలని జేఏసీ నాయకులు ప్రభుత్వాన్ని కోరారు.విద్య అనేది వ్యాపారం కాదని, ప్రతి బిడ్డకు విద్యను అందించడం రాష్ట్ర ప్రభుత్వ రాజ్యాంగబద్ధ బాధ్యత అని వారు పేర్కొన్నారు. ప్రస్తుతం అనేక ప్రైవేట్, కార్పొరేట్ విద్యాసంస్థలు ప్రభుత్వ నిబంధనలను పట్టించుకోకుండా ఇష్టారాజ్యంగా ఫీజులు వసూలు చేస్తూ పేద, మధ్యతరగతి కుటుంబాలపై తీవ్ర ఆర్థిక భారం మోపుతున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు.అదేవిధంగా రైట్ టు ఎడ్యుకేషన్ (ఆర్‌టీఈ) చట్టం--2009 ప్రకారం ప్రైవేట్ పాఠశాలల్లో ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ మరియు ఆర్థికంగా వెనుకబడిన వర్గాల పిల్లలకు 25 శాతం ఉచిత సీట్లు కేటాయించాల్సిన నిబంధన ఉన్నప్పటికీ, రాష్ట్రంలోని అనేక విద్యాసంస్థలు ఈ చట్టాన్ని అమలు చేయడం లేదని జేఏసీ నాయకులు ఆరోపించారు. ఈ పరిస్థితిని తీవ్రంగా ఖండిస్తూ ప్రభుత్వం వెంటనే చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో చెన్నోజి శ్రీనివాసులు, ఎన్‌బీఎంఐ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు కృష్ణా నాయక్, ఎన్‌బీఎంఐ తెలంగాణ రాష్ట్ర లీగల్ అడ్వైజర్ రవి రాజ్ రాథోడ్, జనసేన సీనియర్ నాయకులు రమేష్, ఆర్. భరత్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా రవి రాజ్ రాథోడ్ మాట్లాడుతూ, తెలంగాణ రాష్ట్రంలో ప్రతి ప్రైవేట్ మరియు కార్పొరేట్ విద్యాసంస్థకు వర్తించే విధంగా ఫీజు నియంత్రణ చట్టాన్ని తీసుకురావాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని డిమాండ్ చేశారు. అలాగే ఆర్‌టీఈ చట్టాన్ని కచ్చితంగా అమలు చేసి పేద విద్యార్థులకు న్యాయం చేయాలని కోరారు. విద్య ప్రతి బిడ్డ ప్రాథమిక హక్కు అని, ఆ హక్కును కాపాడేందుకు ప్రభుత్వం తక్షణ చర్యలు చేపట్టాలని ఆయన అన్నారు.

## అర్టిఈ చట్టం 2009 ప్రకారం పాఠశాలలో ఉచిత విద్యా విధానం అమలు చేయాలి: అక్కల సురేష్ శివసేన మేడ్చల్ జిల్లా ఇంచార్జీ



**కీసర మండలం వాస్తవ తెలంగాణ న్యూస్/** మేడ్చేల్ జిల్లా నాగారం డివిజన్ శివసేన మేడ్చల్ ఇంచార్జీ అక్కల సురేష్ తెలంగాణ రాష్ట్రంలో ఉచిత మరియు నిర్బంధ విద్య హక్కు చట్టం (ఆర్ టి ఈ యాక్ట్, 2009) అమలులో ఉన్నప్పటికీ, పలు ప్రైవేట్ పాఠశాలలు ఈ చట్టంలోని నిబంధనలను సమర్థవంతంగా అమలు చేయడం లేదనే ఫిర్యాదుల నేపథ్యంలో, ఈ అంశంపై పూర్తి వివరాలను తెలుసుకొని తగిన చర్యలు తీసుకోవాలని కోరుతూ శివసేన మేడ్చల్ ఇన్‌చార్జ్ అక్కల సురేష్ కుమార్ , జిల్లా విద్యాశాఖ అధికారి (డి ఈ ఓ) జి. రేణుకాదేవి కి సమాచార హక్కు చట్టం (సమాచార హక్కు చట్టం 2005) క్రింద దరఖాస్తు సమర్పించారు.ఈ ఆర్‌టీఐ ద్వారా జిల్లాలోని ప్రైవేట్ పాఠశాలల్లో ఆర్ టి ఈ చట్టం అమలు పరిస్థితి, సెక్షన్ 12(1)(సి) కింద పేద మరియు వెనుకబడిన వర్గాల పిల్లలకు కల్పిస్తున్న ఉచిత ప్రవేశాల వివరాలు, నిబంధనలు ఉల్లంఘించిన పాఠశాలలపై తీసుకున్న చర్యల గురించి సమాచారం కోరడం జరిగింది.ప్రతి చిన్నారికి నాణ్యమైన విద్య అందేలా ప్రభుత్వం మరియు సంబంధిత అధికారులు చట్టబద్ధమైన చర్యలు తీసుకోవాలని ఈ సందర్భంగా శివసేన మేడ్చల్ ఇంచార్జీ అక్కల సురేష్ కుమార్ విజ్ఞప్తి చేశారు.

## ఆత్మకూర్ లో విద్యార్థులకు ఉచిత పాఠ్యపుస్తకాలు, నోటుబుక్కుల పంపిణీ మండల విద్యాధికారి ఎన్ శంకర్




**సదాశివపేట వాస్తవ తెలంగాణ న్యూస్** సంగారెడ్డి జిల్లాసదాశివపేట మండలంలోని జడ్పీహెచ్ఎస్ ఆత్మకూర్ పాఠశాలలో పాఠశాల ప్రారంభం రోజు న విద్యాశాఖ అధికారుల ఆదేశానుసారం ఉచిత పాఠ్యపుస్తకాలు, నోటు పుస్తకాలు విద్యార్థులకు అందజేయడం జరిగింది. ఈ మండలంలోని అన్ని ప్రభుత్వ పాఠశాలలో పాఠ్యపుస్తకాలను మరియు నోట్ పుస్తకాలను సప్లై చేయడం జరిగిందని మండల విద్యాధికారి తెలియజేశారు.కార్యక్రమంలో మండల విద్యాశాఖ అధికారి మాట్లాడుతూ పాఠశాల ఆవరణ తరగతి గదులు పరిశుభ్రంగా ఉండాలని సూచించారు. ఆత్మకూరులో పాఠశాల ప్రారంభం రోజే పాఠశాలకు వచ్చిన విద్యార్థులకు ఉచిత పాఠ్యపుస్తకాలు మరియు నోటుబుక్కులను సరఫరా చేశారు. ఈ కార్యక్రమంలో ఆత్మకూర్ గ్రామ ఉపసర్పంచ్ తలారి అశోక్ మరియు వార్డు మెంబర్స్ ప్రభు ఏ ఏ పీ సి చైర్మన్ అమృతమ్మ, ఉపాధ్యాయులు మరియు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## ఆల్వాల్ తెలికామ్ కాలనీ జరిగిన ఘటన పై వెంటనే చర్య తీస్తోకోవాలి అఖిల భారతీయ యునైటెడ్ పద్మశాలి సంగం. అధ్యక్షులు మ్యాడం బాబు రావు

**వాస్తవ తెలంగాణా డైలీ న్యూస్./** ఆల్వాల్ టేలీకామ్ కలని లో శుక్రవారం 12 వ తేదీన అర్ధరాత్రి జరిగిన ఘోర ప్రమాదంలో తండ్రి కూతురు విద్యుత్ షార్ట్ సర్క్యూట్ వలన అక్కడికక్కడే చనిపోవడం జరిగింది. టేలికావ్ం వాసులంతా శోకసముద్రంలో మునిగిపోయారు. ఇంత జరిగినా విద్యుత్ శాఖ నిమ్మకు నీరు ఎత్తినట్టు వున్నారు. కాలనీ సెక్రటరీ కాలనీవాసులు పెరిగిన చెట్టు కొమ్మలను వెంటనే తొలగించి ఉంటే రెండు నిండుపానాలు పోయేటి కావాలి స్థానికులు తెలిపారు. ఇంటి ముందు ఉన్న కారుపై విద్యుత్ తీగలు పడడంతో ఇంటి ముందు ఉన్న కారు పై పడటంతో సందీప్(45) రితిక (16) చెట్ల కొమ్మలు తొలగించే ప్రయత్నంలో కరెంట్ తీగలు తగిలి అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోయారు. ఈ సంఘటనను అఖిలభారత యునైటెడ్ పద్మశాలి సంఘ అధ్యక్షుడు బాబురావు తీవ్రంగా ఖండిస్తూ. చనిపోయిన బిడ్డలకు 25 లక్షల చొప్పున నష్టపరిహారం చెల్లించాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. గాయపడిన భార్యకు శ్వేత(35)కూ ప్రభుత్వ ఉద్యోగం ఇవ్వాల్సిందిగా ఆయన డిమాండ్ చేశారు.





# సింగరేణి ప్రజల ప్రేమతోనే టీఆర్ఎస్ జెండా ఎగరేస్తాం

## ఈ గడ్డ మీది నుంచే తెలంగాణ రక్షణ సేన రాజకీయం

- కాంగ్రెస్ పార్టీ అవినీతి వల్లే సింగరేణి నష్టపోతోంది
- సంస్థను ప్రైవేట్ పరం చేసే కుట్ర చేస్తున్నారు
- గుంటనక్క మాయలో కిషన్ రెడ్డి పడ్డారని ఫైర్

మంచిర్యాల గడ్డ మీద నుంచే తెలంగాణ రాష్ట్ర సేన రాజకీయం చేస్తుందని టీఆర్ఎస్ అధినేత్రి కల్వకుంట్ల కవిత ధ్వజమెత్తారు. ఈ ప్రాంత ప్రజల ప్రేమను పొంది అన్నిచోట్ల టీఆర్ఎస్ జెండా ఎగరేస్తామని ఆమె స్పష్టం చేశారు. సింగరేణి బాయిబాట కార్యక్రమంలో భాగంగా జిల్లా పర్యటనకు వచ్చిన కవిత సోమవారం స్థానిక ఎం కన్వెన్షన్ హాలులో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మాట్లాడారు. 'తాము సింగరేణి ప్రాంతానికి వెళ్తున్నామని తెలిసే గుంటనక్క అక్కడకు వచ్చిందని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్కని ఉద్దేశించి కవిత పరోక్షంగా విమర్శించారు. సింగరేణి హక్కులను కాపాడేది హెచ్ఎంఎస్, టీఆర్ఎస్ మాత్రమేనని, జీఎం చేసే పనులను సీఎం, క్లర్క్ చేసే పనులను డిప్యూటీ సీఎం చేస్తున్నారని ఎద్దేవా చేశారు. న్యాయం చేయగలిగే పరిస్థితుల్లో ఉండి ప్రతిపక్షాల మాదిరిగా కార్మికుల దగ్గరకు వస్తుండడం విచారమని చెప్పారు. కేంద్రం తెచ్చిన నాలుగు లేబర్ కోడ్ లను వ్యతిరేకిస్తున్నామని, రాష్ట్ర ప్రభుత్వం వాటికి వ్యతిరేకంగా తీర్మానాలు చేయాలని కవిత డిమాండ్ చేశారు. కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి ఈ భూమి పుత్రుడైతే సింగరేణికి మేలు చేయాలని సూచించారు. మంచిర్యాల నుంచే బొగ్గుబాయి యాత్ర ప్రారంభించుకోవటం ఆనందంగా ఉంది. తెలంగాణలో తాము ఒక ప్రాంతీయ పార్టీగా తెలంగాణ రక్షణ సేనను ప్రారంభించామని కవిత వివరించారు.

వాస్తవ తెలంగాణ

### లేబర్ కోడ్ చట్టాలను వ్యతిరేకిస్తున్నాం..!

కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన నాలుగు లేబర్ కోడ్ చట్టాలను తెలంగాణలో అమలు చేయమని రాష్ట్ర ప్రభుత్వం తీర్మానం చేయాలని కోరారు. కిషన్ రెడ్డి కూడా గుంటనక్క మాయలో పడ్డారు. గుంటనక్క లేఖ రాయగానే ఆయన కూడా లేఖ రాశారని విమర్శించారు. కిషన్ రెడ్డి గారికి చిత్తశుద్ధి ఉంటే తెలంగాణకు ఎక్కువ కోల్ బ్లాక్స్ కేటాయించేలా చూడాలని కోరారు. గతంలో సింగరేణిలో వచ్చే పోస్టులను జీఎం ఇచ్చే వారు కానీ ఇప్పుడు వాటిని సీఎం ఇస్తున్నాడు. ముందు ఈ ప్రభుత్వం సింగరేణికి బకాయి ఉన్న మొత్తం అప్పు కట్టాలి. నెలకు రెండుసార్లు మెడికల్ బోర్డును ఏర్పాటు చేయాలి. సింగరేణి కార్మికులకు అన్యాయం చేసిన ద్రోహ పార్టీ కాంగ్రెస్ పార్టీయే. అలియాస్ నేమ్స్ విషయంలో కార్మికులను ఇబ్బంది పెట్టకుండా వారికి మంచి చేయాలి. అదే విధంగా సింగరేణి కార్మికులకు సొంత ఇల్లు ఉండాల్సిన అవసరం ఉంది. అందుకోసం ప్రభుత్వం వారికి 250 గజాల స్థలం ఇవ్వాలి. తాము అధికారంలోకి వచ్చిన తర్వాత సింగరేణి కార్మికులకు ఇళ్లు కట్టుకునేందుకు 250 గజాల స్థలం ఇస్తామని' కవిత వెల్లడించారు. సింగరేణిలో విజిలెన్స్ అనేది జోక్ గా మారింది. పదో తరగతి పాసయ్యారో లేదో విజిలెన్స్ చూస్తుందంట అని ఎద్దేవా చేశారు. అసలు సింగరేణి కార్మికులు పదో తరగతి పాస్ కావాలన్న నిబంధన ఎక్కడ ఉంది.. సింగరేణిలో చదువు ప్రామాణికం కాదు. మ్యాన్ పవర్ తగ్గించేందుకు ఈ కుట్ర చేస్తున్నారని విమర్శించారు.

### తొమ్మిది నెలలుగా ఒక్క నోటిఫికేషన్ లేదు...

క్లర్క్ పోస్టులకు 9 నెలల క్రితం నోటిఫికేషన్ వేసి ఇప్పటి కూడా ఎగ్జామ్ పెట్టలేదని కవిత మండిపడ్డారు. సింగరేణిలో ఉద్యోగాలు లేక యువత ఇబ్బంది పడుతోందని, వెంటనే ఎగ్జామ్ ను నిర్వహించాలని కోరారు. సింగరేణిలో మెషీన్స్ రిపేర్ చేసేందుకు యువతకు అవకాశం ఇవ్వాలని, వారికి లోన్లు ఇచ్చి పరిశ్రమలు పెట్టిస్తే యువతకు ఉపాధి దొరుకుతుందని చెప్పారు. తాము అధికారంలోకి వచ్చాక యువతకు 2 లక్షల నుంచి 20 కోట్ల వరకు రుణాలు ఇచ్చి సింగరేణిలో మెషీన్లు రిపేర్ చేసే పరిశ్రమ పెట్టుకునేలా చేస్తామని కవిత వెల్లడించారు. 33 వేల కోట్ల రెవెన్యూ ఇచ్చే సంస్థ కళ్లముందే పాడవుతుంటే మాకు చాలా బాధగా ఉందన్నారు. ఈ కాంగ్రెస్ పార్టీ చేస్తున్న అవినీతి కారణంగానే సింగరేణి సంస్థకు నష్టం జరుగుతోందని, గతంలో నైనీ బ్లాక్ ను ఏదో చేద్దామని చూస్తే మనందరం పోరాటం చేస్తే వెనక్కి తగ్గాల్సి వచ్చిందని ఆమె తెలిపారు.

### రాజస్థాన్ లో సోలార్ ప్లాంట్ ఎందుకు..?

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రాజస్థాన్ లో సోలార్ ప్లాంట్ పెట్టడం ఎందుకని, అదే సోలార్ ప్లాంట్ ను మన దగ్గర పెట్టవచ్చు కదా..? అని కవిత ప్రశ్నించారు. రాజస్థాన్ లో పెట్టాలని భావిస్తున్న సోలార్ ప్లాంట్ ను వెంటనే విరమించుకోవాలని ఆమె డిమాండ్ చేశారు. :ఇప్పటికే తాము డిజీల్ కుంభకోణం గురించి చెప్పాం. పేపర్లు కూడా రాసి రాసి అలసిపోయాయి. కానీ ఇప్పటి వరకు దాని మీద ఒక్క చర్య కూడా తీసుకోలేదని' మండిపడ్డారు. సింగరేణి సొమ్మును సీఎం సరదాలో కోసం ఫుట్ బాల్ మ్యాచ్ లకోసం ఖర్చు చేస్తున్నారని ఎద్దేవా చేశారు. ఆ నిధులను కనీసం కొడంగల్ కూడా కాకుండా తన సరదాలకు ఖర్చు చేస్తున్నాడని వాపోయారు.

# మెట్రోపై.. కుట్రలు!

## కేటీఆర్, కిషన్ రెడ్డి డ్రామాలు

- మెట్రో విస్తరణకు సైంధవుల్లా అడ్డుపడుతున్నారు
- ₹13 వేల కోట్లకుపైగా రుణాన్ని నిలిపేసిన కిషన్ రెడ్డి
- కేటీఆర్ వెనుక ఉండి ఆడిస్తున్నారన్న సీఎం రేవంత్
- కేసీఆర్ వల్లే మెట్రోకి ₹7 వేల కోట్ల నష్టం
- ప్రజావసరాలకు అనుగుణంగా మెట్రో నిర్మాణం జరగలేదు
- ఇప్పటికైనా కిషన్ రెడ్డి సహకరించాలన్న రేవంత్




వాస్తవ తెలంగాణ మెట్రోను ఆపడానికి కేంద్రమంత్రి కిషన్ రెడ్డి, బీఆర్ఎస్ నేత కేటీఆర్ కుట్రలు చేస్తున్నారని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆరోపించారు. మెట్రో ఫేజ్ 2 పనులకు కేంద్రంతో మిలాఖత్ అయిన కిషన్ రెడ్డి ఆ పనులు ఆపడమే కాకుండా.. ప్రాజెక్టుకు రావాలసిన రుణాన్ని అడ్డుకున్నారని అగ్రహం వ్యక్తం చేశారు. హైదరాబాద్‌లో సోమవారం మీడియాతో మాట్లాడుతూ.. హైదరాబాద్‌ను విశ్వనగరం అని చెప్పుకుంటున్నామని అన్నారు. అంతర్జాతీయ ప్రమాణాలతో రవాణా సౌకర్యం ఉండాలన్నారు. ఉమ్మడి రాష్ట్రంలోనే హైదరాబాద్ అభివృద్ధికి కృషి చేశారని తెలిపారు. కాంగ్రెస్ హయాంలోనే మెట్రో పనులు ప్రారంభమయ్యాయని. ₹15వేల కోట్లతో పనులను ప్రారంభించినట్లు చెప్పారు. కేసీఆర్ హయాంలో మెట్రో నిర్మాణంలో నిర్లక్ష్యం వహించారని రేవంత్ విమర్శించారు. సొంత ఆస్తులు పెంచుకోవాలనే గత పాలకులు ఆలోచించారని.. కేసీఆర్ తీరు వల్లే మెట్రో విస్తరణ ఆలస్యమైందని ఆరోపించారు. ప్రజల అవసరాలకు తగట్టుగా హైదరాబాద్ మెట్రో నిర్మాణం జరగలేదన్నారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం నిర్లక్ష్యం, ఆలస్యం వల్లే మెట్రో విస్తరణ పూర్తి కాలేదన్నారు. 2015లో పూర్తి కావాల్సిన మెట్రోను 2020 వరకు పొడిగించడంతో నిర్మాణ వ్యయం అంచనా పెరిగిందన్నారు. కేసీఆర్ మూడేళ్లు డిలే చేయడం వల్లే ₹7వేల కోట్ల నష్టం వాటిల్లిందన్నారు.

### రెండో దశ విస్తరణకు చేతులెత్తిసిన ఎల్అండ్‌టీ..

తొలిదశ మెట్రోతోనే నష్టాలు వస్తున్నాయని ఎల్ అండ్ టి సంస్థ చెప్పిందని ముఖ్యమంత్రి రేవంత్ అన్నారు. ఏటా ₹400కోట్లకు పైగా నష్టం వస్తోందని పేర్కొన్నారు.. మెట్రో రెండో దశలో భాగస్వామ్యానికి ఆ సంస్థ నిరాకరించిందని.. ఎల్ అండ్ టి నుంచి మెట్రో కొంటేనే సమస్య తీరుతుందని కేంద్రం చెప్పిందన్నారు. ₹30వేల కోట్ల మెట్రోను ₹15వేల కోట్లకు కొనుగోలు చేశామన్నారు. ప్రస్తుతం మెట్రో నిర్మాణానికి కి.మీ.కు ₹350కోట్లు ఖర్చవుతుందని పేర్కొన్నారు. కాంగ్రెస్ అధికారంలోకి రాగానే మెట్రో విస్తరణపై దృష్టి పెట్టామని వెల్లడించారు. మెట్రో సెకండ్ ఫేజ్ కోసం కేంద్రంపై ఒత్తిడి తెచ్చామని.. 122కి.మీ. మెట్రో విస్తరణకు ఎల్ అండ్ టి తిరస్కరించిందన్నారు. ఒకప్పుడు ఢిల్లీ, హైదరాబాద్ మెట్రోలు అగ్రస్థానంలో ఉండేవన్నారు.

### రైల్వే ఫైనాన్స్ కార్పొరేషన్ ₹13,400 కోట్ల రుణం.. రాకుండా అడ్డుకున్న కిషన్ రెడ్డి

ఇండియన్ రైల్వే ఫైనాన్స్ కార్పొరేషన్ నుంచి రుణం బదిలీ ప్రక్రియకు అంతా సిద్ధం చేసినట్లు సీఎం తెలిపారు. ₹84కోట్ల డాక్యుమెంట్ ఫీజు కూడా చెల్లించామన్నారు. ఈక్విటీ కింద ₹1,400 కోట్లు జమచేశామన్నారు. ₹13,400 కోట్లకు 4శాతం వడ్డీకి 20ఏళ్లకు ఒప్పించామని వివరించారు. మే 21న కేంద్ర మంత్రి అశ్వినీ వైష్ణవ్‌ను కిషన్‌రెడ్డి కలిసి అడ్డుపడ్డారని ఆగ్రహం వ్యక్తం చేశారు. తెలంగాణలో బీజేపీ ఉండాలా? వద్దా? అని ఒత్తిడి చేశారని.. కిషన్‌రెడ్డి వల్లే రుణం బదిలీ ఆగిపోయిందని మండిపడ్డారు. మెట్రో ప్రాజెక్ట్‌ను కిషన్‌రెడ్డే అడ్డుకుంటున్నారని ఆరోపించారు. కిషన్‌రెడ్డి నిధులు విడుదల చేయిస్తారా? లేదా? అంటూ సీఎం రేవంత్ రెడ్డి ప్రశ్నించారు. నిజానికి ఈ రోజుకల్లా లోన్ బదిలీ పూర్తి కావాల్సి ఉంది. కానీ, కేవలం కిషన్ రెడ్డి రాజకీయం వల్లే ఈ ప్రక్రియ నిలిచిపోయిందన్నారు. వాస్తవానికి కిషన్ రెడ్డికి మెట్రో ఆపేంత తెలివి తేటలు లేవని, బీఆర్ఎస్ నేత కేటీఆర్ ఆయన వెనుక ఉండి నడిపించడం వల్లే రుణం రాష్ట్రానికి రావడం నిలిచిపోయిందని ఆరోపించారు.

### ఎన్‌వోసీ అయినా ఇప్పించాలి..

అసలు ఐఆర్ఎఫ్‌సీ లోన్ ఎందుకు ఇవ్వట్లేదో కిషన్ రెడ్డి సమాధానం చెప్పాలని రేవంత్ ప్రశ్నించారు. లోన్ శాంక్షన్ కాకుండా మీరే అడ్డుకుంటున్నారా? లేదా? అన్నదానిపై స్పష్టత ఇవ్వాలి. దీనిపై కేంద్ర మంత్రిగా కిషన్ రెడ్డి బాధ్యత తీసుకుని మాట్లాడుతారా? లేదా? అని నిలదీశారు. ఒకవేళ కేంద్రం లోన్ ఇవ్వకపోతే... కనీసం వేరే చోట తెచ్చుకోవడానికి ఎన్ ఓసీ అయినా ఇప్పిస్తారా లేదా అని ప్రశ్నించారు. గతంలో మాజీ సీఎం కేసీఆర్ తిట్టినట్లుగా తామెప్పుడూ కిషన్ రెడ్డిని తిట్టలేదని... కేంద్రమంత్రిగా ఆయనపై గౌరవం ఉంది కాబట్టే సమన్వయం కోరుకుంటున్నామని స్పష్టం చేశారు.

### మెట్రోకి సహకరిస్తే.. ఒక స్టేషన్ కు కిషన్ రెడ్డి పేరు పెడతా..

మెట్రో ఫేజ్ 2 పనులకు కిషన్ రెడ్డి సహకరిస్తే ఒక మెట్రో స్టేషన్‌కు ఆయన పేరు పెడతామని రేవంత్ అన్నారు. కిషన్ రెడ్డి పట్ల తనకు వ్యతిరేకత లేదని మెట్రో విషయంలో ఆయన ధైర్యంగా ఉంటే తాను అండగా ఉంటానన్నారు. మెట్రో విషయంలో కేంద్రం వెంటనే లోన్ రిలీజ్ చేయకపోతే ప్రత్యామ్నాయ అంశాలను పరిశీలిస్తామన్నారు. కిషన్ రెడ్డి కేంద్రమంత్రి కాబట్టి నిధుల అంశం ఆయనను అడుగుతున్నామని సీఎం రేవంత్ పేర్కొన్నారు.

### కిషన్‌రెడ్డికి డెడ్‌లైన్..

మెట్రో ఫేజ్ 2 విస్తరణ రుణాన్ని ఈరోజు సాయంత్రం లోగా విడుదల చేయించాలని కేంద్ర మంత్రి కిషన్ రెడ్డికి రేవంత్ డెడ్ లైన్ విధించారు.. ఒక వేళ నిధులు విడుదల చేయించలేకపోతే ఎన్ ఓ సి అయినా ఇప్పించాలని కోరారు. ఎన్ ఓ సి ఇస్తే ఇతర ఫైనాన్స్ సంస్థల ద్వారా రుణం తెచ్చుకుని మెట్రో ఫేజ్ 2 ప్రాజెక్ట్‌ను పూర్తి చేస్తామని చెప్పారు.. ఈ రెండింటిలో ఏది చేసినా కిషన్ రెడ్డి ని ప్రజల సమక్షంలో సత్కరిస్తామన్నారు..

### ప్రధాని మోదీ రాజీనామా చేస్తే...

తనను బీజేపీ వారు రాజీనామా చేయాలని కోరుతున్నారని, అయితే తాను ఎందుకు రాజీనామా చేయాలని రేవంత్‌రెడ్డి ప్రశ్నించారు.. తనకు సంపూర్ణ మెజార్టీ ఉందని తేల్చి చెప్పారు.. పలు పార్టీల మద్దతుతో మోదీ ప్రభుత్వం నడుస్తున్నదని.. ముందుగా ప్రధానిగా మోదీ రాజీనామా చేస్తే తాను కూడా రాజీనామా చేస్తానని స్పష్టంచేశారు.

# కాప్రా లో ఫుట్‌బాల్ సందడి - యువతకు పరమేశ్వర్ రెడ్డి ప్రోత్సాహం

### వల్లువర్ నగర్‌లో ఫుట్‌బాల్ సమ్మర్ క్యాంప్ ముగింపు.. క్రీడాకారులకు బహుమతులు, సర్టిఫికెట్లు అందజేసిన పరమేశ్వర్ రెడ్డి








**కాప్రా మండలం వాస్తవ తెలంగాణ న్యూస్/** మేడ్చల్ జిల్లా కాప్రా డివిజన్ వల్లువర్ నగర్ ఫుట్‌బాల్ సమ్మర్ కోచింగ్ క్యాంప్ ముగింపు కార్యక్రమం ఘనంగా జరిగింది. ఉప్పల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ మందుముల పరమేశ్వర్ రెడ్డి ముఖ్యఅతిథిగా హాజరై, శిక్షణ పూర్తి చేసుకున్న క్రీడాకారులకు బహుమతులు, సర్టిఫికెట్లు ప్రదానం చేశారు. ఈ సందర్భంగా పరమేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ.. "ప్రపంచవ్యాప్తంగా ప్రాముఖ్యత గల ఫుట్‌బాల్ క్రీడలో కోచింగ్ తీసుకున్న చిన్నారులకు శుభాకాంక్షలు. క్రీడలు యువత మానసిక, శారీరక దృఢత్వానికి దోహదపడతాయి. యువత పెడదారి పట్టకుండా క్రమశిక్షణ గల పౌరులుగా తీర్చిదిద్దుతాయి" అని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం క్రీడలకు, క్రీడాకారులకు పెద్దపీట వేస్తోందని తెలిపారు. కాప్రా డివిజన్‌లో ఫుట్‌బాల్‌కు ఉన్న ఆదరణను దృష్టిలో ఉంచుకుని గెలీలియో కాలనీ, వల్లువర్ నగర్, కందిగూడాలలో 10 కోట్ల తో అత్యాధునిక హంగులతో ఫుట్‌బాల్ క్రీడా మైదానాలు నిర్మించనున్నట్లు తెలిపారు. సీఎం రేవంత్ రెడ్డి స్వతహాగా ఫుట్‌బాల్ క్రీడాకారులని, ఫుట్‌బాల్‌కు మరింత ఆదరణ లభించాలనే ఉద్దేశంతో ఉప్పల్ స్టేడియంలో అంతర్జాతీయ క్రీడాకారులతో మ్యాచ్ నిర్వహించి, ఔత్సాహిక క్రీడాకారులను ప్రోత్సహించారని గుర్తుచేశారు. ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేసిన మాజీ కౌన్సిలర్ రాజేందర్ ని పరమేశ్వర్ రెడ్డి అభినందించారు. వల్లువర్ నగర్ ఫుట్‌బాల్ అకాడమీ సభ్యులు మందుముల పరమేశ్వర్ రెడ్డి ని శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో టీపీసీసీ ఎక్స్-సర్వీస్‌మెన్ విభాగం చైర్మన్ పి. రాజేంద్రన్, విజయ్ రెడ్డి,జాతీయ కార్యదర్శి ఁ జాతీయ ఫుట్‌బాల్ క్రీడాకారుడు పి. ధర్మేందర్, టి ఎఫ్ ఏ లైసెన్స్‌డ్ కోచ్ పి.డి. ఇమ్మాన్యుయేల్, ఫుట్‌బాల్ కోచ్ వి. శివకుమార్, ప్రధాన కార్యదర్శి పి. గుణశేఖర్, సీనియర్ నాయకులు ఎం. రాజు, పి. రాజశీలన్ మేడ్చల్-మల్కాజ్‌గిరి జిల్లా వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ విఠల్ నాయక్, జిల్లా ఏ ఎం సి డైరెక్టర్ పూర్ణ యాదవ్, ఏ ఎం సి మాజీ డైరెక్టర్ కొబ్బనూరి నాగరాజు, కాప్రా డివిజన్ కాంగ్రెస్ అధ్యక్షులు కొబ్బనూరి నాగశేషు, సీనియర్ నాయకులు ,పడమటి మల్లారెడ్డి, బాబురావు, జి. సత్యనారాయణ, తన్నీరు శ్రీహరి, గుణశేఖర్, రాకేష్ యాదవ్, మనోజ్ కుమార్, ఆకుల సంతోష్, రాజశీలన్, కౌకుంట్ల ప్రకాష్ రెడ్డి, అజీజ్, లింగం తదితరులు పాల్గొన్నారు.

# ప్రపంచ రక్తదాతల దినోత్సవం సందర్భంగా మెగా రక్తదాన శిబిరాన్ని నిర్వహించిన ఐబీఎస్ హైదరాబాద్..






**శంకర్పల్లి వాస్తవ తెలంగాణ న్యూస్;** పుస్తకాలు, తరగతి గదులను దాటి సమాజంపై సానుకూల ప్రభావం చూపే నాయకులను తీర్చిదిద్దుతున్న ఐబీఎస్ హైదరాబాద్ నాయకత్వ లక్షణాలను పెంపొందించడమే కాకుండా సమాజ సేవకు ప్రాధాన్యతనిస్తూ, ఐసీఎఫ్ఏఐ బిజినెస్ స్కూల్, హైదరాబాద్ ప్రపంచ రక్తదాతల దినోత్సవం సందర్భంగా మెగా రక్తదాన శిబిరాన్ని సోమవారం విజయవంతంగా నిర్వహించింది. సమాజంపై అర్థవంతమైన ప్రభావాన్ని సృష్టించాలనే లక్ష్యంతో ఈ మానవతా కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ కార్యక్రమం ఐసీఎఫ్ఏఐ ఫౌండేషన్ ఫర్ హయ్యర్ ఎడ్యుకేషన్ ప్రాంగణంలో, మహిళలు మరియు చిన్నారుల వైద్య సేవలకు ప్రసిద్ధి చెందిన నిలోఫర్ ఆసుపత్రి మరియు ఇండియన్ డెవలప్‌మెంట్ ఫౌండేషన్ (ఐ డి ఫ్) సహకారంతో నిర్వహించబడింది. ఐబీఎస్‌కు చెందిన నాయకత్వం మరియు జాతి నిర్మాణ క్లబ్ అయిన క్లబ్ సంకల్ప్ ఈ కార్యక్రమానికి నాయకత్వం వహించింది. విద్యార్థి కార్యకలాపాల సమన్వయకర్త ప్రొఫెసర్ మాధవి గరికపర్తి మార్గదర్శకత్వంలో విద్యార్థి నాయకులు ఈ కార్యక్రమాన్ని సమర్థవం తంగా నిర్వహించి, వాస్తవ జీవిత నిర్వహణ నైపుణ్యాలు మరియు సామాజిక బాధ్యతను ప్రదర్శించారు. ఈ రక్తదాన శిబిరానికి విద్యార్థులు, అధ్యాపకులు మరియు సిబ్బంది నుండి విశేష స్పందన లభించింది. సమాజ సేవలో తమ వంతు పాత్ర పోషించాలనే సంకల్పంతో పెద్ద సంఖ్యలో రక్తదాతలు ముందుకు వచ్చారు. రక్తదాన కేంద్రం వద్ద కనిపించిన పొడవైన క్యూలు, అవసరమైన వారికి నిస్వార్థంగా సేవ చేయాలనే క్యాంపస్ సమాజం యొక్క నిబద్ధతను ప్రతిబిం బించాయి. నిలోఫర్ ఆసుపత్రికి చెందిన వైద్య బృందాలు రక్తదాన ప్రక్రియను సురక్షితంగా, క్రమబద్ధంగా నిర్వహిం చాయి. ఇండియన్ డెవలప్‌మెంట్ ఫౌండే షన్ ప్రతినిధులు కార్యక్రమ నిర్వహణలో విద్యార్థులు చూపిన సమన్వయాన్ని అభినందిస్తూ, మహిళలు మరియు చిన్నారుల ప్రాణాలను రక్షించేందుకు తమ వంతు సహకారం అందించిన రక్తదాతలకు కృతజ్ఞతలు తెలిపారు. తరగతి గదులకే పరిమితం కాకుండా, సమాజంలో ఉన్న అత్యవసర ఆరోగ్య అవసరాలను గుర్తించి వాటి పరిష్కారానికి ముందుకు రావడం ద్వారా ఐబీఎస్ హైదరాబాద్ విద్యార్థులు, అధ్యాపకులు మరియు సిబ్బంది నిజమైన నాయకత్వం అనేది కేవలం మాటల్లో కాకు ండా, మానవతా దృక్పథంతో కూడిన కార్యాచరణలోనే ప్రతిఫలిస్తుందని మరోసారి నిరూపించారు.

# కేబుల్ టీవీ జర్నలిస్టుల హక్కుల కోసం రౌండ్ టేబుల్ సమావేశం విజయవంతం

### కేబుల్ టీవీ ఛానళ్లలో పనిచేస్తున్న జర్నలిస్టులకు అక్రిడిటేషన్ కార్డుల మంజూరు చెస్తాం



**హైదరాబాద్,వాస్తవ తెలంగాణ న్యూస్ :** తెలంగాణ రాష్ట్రంలోని కేబుల్ టీవీ రంగానికి చెందిన జర్నలిస్టులు, నిర్వాహకులు, ఎంఎస్‌వోలు, సీఈఓలు ప్రతినిధుల సమక్షంలో కేబుల్ టీవీ రంగ సమస్యలు, అక్రిడిటేషన్ హక్కుల సాధనపై కీలకంగా నిర్వహించిన రౌండ్ టేబుల్ సమావేశం సోమవారం బషీర్‌బాగ్ ప్రెస్ క్లబ్‌లో విజయవంతంగా జరిగింది. ఈ సమావేశం లో ముఖ్య అతిథితులుగా మీడియా అకాడమీ చైర్మన్ శ్రీనివాసరెడ్డి , జే ఏ సి ముఖ్య సలహాదారుడు సీనియర్ జర్నలిస్ట్ పాశం యాదగిరి, టి జే ఎస్ ఎస్ రాష్ట్ర అధ్యక్షుడు ఆనం చిన్ని వెంకటేశ్వర రావు, ఏ డబ్ల్యూ జే ఏ జాతీయ అధ్యక్షుడు కే కోటేశ్వర రావు, ఏం ఎస్ వో కోలా కిషోర్ గౌడ్ హాజరయ్యారు. సమావేశంలో కేబుల్ టీవీ రంగానికి సంబంధించిన పలు ముఖ్య అంశాలపై విస్తృత చర్చ జరిగింది. ముఖ్యంగా కేబుల్ టీవీ ఛానళ్లలో పనిచేస్తున్న జర్నలిస్టులకు అక్రిడిటేషన్ కార్డుల మంజూరు, డిజిటల్ సాంకేతిక పరిణామాల నేపథ్యంలో జర్నలిస్టుల హక్కుల పరిరక్షణ, అలాగే రాష్ట్ర మరియు జిల్లా స్థాయి అక్రిడిటేషన్ కమిటీల్లో కేబుల్ టీవీ రంగానికి ప్రాతినిధ్యం కల్పించాల్సిన అవసరంపై స్పష్టమైన అభిప్రాయాలు వ్యక్తమయ్యాయి. ఈ సందర్భంగా పలువురు ముఖ్య అతిథులు మాట్లాడుతూ కేబుల్ టీవీ జర్నలిస్టులు ఎదుర్కొంటున్న సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి, వారికి న్యాయం జరిగేలా చర్యలు తీసుకోవాలని హామీ ఇచ్చారు. అక్రిడిటేషన్ అనేది ప్రతి జర్నలిస్టుకు మౌలిక హక్కు అని, కేబుల్ టీవీ రంగాన్ని కూడా ప్రధాన మీడియాగా గుర్తించి సమాన అవకాశాలు కల్పించాల్సిన అవసరం ఉందని అభిప్రాయపడ్డారు.సమావేశంలో పాల్గొన్న నాయకులు, జర్నలిస్టులు ఐక్యతతో ముందుకు సాగితే మాత్రమే హక్కులను సాధించగలమని పిలుపునిచ్చారు. కేబుల్ టీవీ రంగానికి బలమైన వేదికగా ఈ సమావేశం నిలిచిందని నిర్వాహకులు తెలిపారు. తెలంగాణ రాష్ట్రంలోని అన్ని కేబుల్ టీవీ సంస్థలు, జర్నలిస్టులు కలిసి సంఘటితంగా పనిచేస్తూ తమ హక్కుల సాధన కోసం ముందుకు రావాలని ఈ సందర్భంగా కోరారు. జే ఏసీ కన్వీనర్లు బి.నరసింహ చారి, భరత్ కుమార్, డా మహ్మద్ యాసిఫ్ పాషా,పొదిళ్ళ వెంకట్ , మహేష్ కుమార్ ఉపాధ్యాయ,రాచర్ల గోపి, డా బాను ప్రసాద్, పీట్ల ప్రతాప్, జితేందర్, శ్రీనివాస్, వేణుగోపాల్, కలీమ్, బ్రహ్మం తదితరులు పాల్గొన్నారు

# నల్లవల్లి గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ ఎన్ఎంఆర్ టీమ్ సభ్యులు బీఆర్ఎస్ పార్టీలో చేరిక







**గుమ్మడిదల,వాస్తవ తెలంగాణ న్యూస్:** పటాన్‌చెరు నియోజకవర్గ బీఆర్ఎస్ పార్టీ ఇంచార్జ్ ఆదర్శ్ రెడ్డి నివాసంలో సోమవారం రోజు జరిగిన కార్యక్రమంలో గుమ్మడిదల బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు ప్రభాకర్ రెడ్డి, ఉప సర్పంచ్ పోచయ్య , బీఆర్ఎస్ గ్రామ అధ్యక్షులు మహేష్ ఆధ్వర్యంలో గుమ్మడిదల మండలం నల్లవల్లి గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ ఎన్ఎంఆర్ టీమ్ సభ్యులు బీఆర్ఎస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ పార్టీ ఇంచార్జ్ ఆదర్శ్ రెడ్డి వారికి పార్టీ కండువాలు కప్పి సాదరంగా పార్టీ లోనికి ఆహ్వానించారు. బీఆర్ఎస్ పార్టీ విధానాలు, ప్రజా సంక్షేమ కార్యక్రమాలకు ఆకర్షితులై యువత పెద్ద సంఖ్యలో పార్టీలో చేరుతున్నారని తెలిపారు.బీఆర్ఎస్ పార్టీ బలోపేతానికి ప్రతి కార్యకర్త కృషి చేయాలని, ప్రజల సమస్యల పరిష్కారానికి కలిసి పనిచేయాలని సూచించారు.బీఆర్ఎస్ పార్టీలో చేరిన మధు, హర్ష, అనిల్ కుమార్, అరుణ్ తేజ, సాయి, శ్రీకాంత్, శ్రీను, హరీష్, నరేష్, సాజిద్ ఖాన్.ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.





Political Scoop

• పొలిటికల్ స్కూప్..

# మీనాక్షి.. ప్రకంపనలు

## తెలంగాణ కాంగ్రెస్ ప్రక్షాళన

- నామినేషన్ తిరస్కరణపై రాహుల్ సీరియస్
- తెలంగాణ పీసీసీ చీఫ్ మార్పుపైనా ఊహాగానాలు
- మధ్యప్రదేశ్ బీజేపీకి లీకు చేసింది ఎవరు?
- తెలంగాణలోని కీలక నేతలే లీకువీరులా
- విచారణకు ప్రత్యేక కమిటీ వేసిన హైకమాండ్
- ప్రాథమిక అంశాలను గుర్తించిన అధిష్ఠానం
- క్రమశిక్షణా రాహిత్యంపై రాహుల్ ఆగ్రహం
- అంతర్గత శత్రువులను క్షమించరాదని నిర్ణయం
- రాష్ట్ర మంత్రివర్గంలోనూ కదలికలకు అవకాశం
- సర్జికల్ స్ట్రైక్ ఉండబోతుందని ఢిల్లీ వర్గాల సమాచారం

తెలంగాణ కాంగ్రెస్‌లో కొంతకాలంగా అంతర్గతంగా సాగుతున్న లీకుల రాజకీయం పరాకాష్టకు చేరింది. ఏఐసీసీ వేదికగా జరిగిన ఒక అనూహ్య పరిణామం..చివరకు తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ సారథి, టీపీసీసీ చీఫ్ బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ కుర్చీకే ఎసరు పెట్టే స్థాయికి చేరడం పొలిటికల్ సర్కిల్స్‌లో పెను సంచలనంగా మారింది. కాంగ్రెస్ అగ్రనేత, లోక్‌సభ ప్రతిపక్ష నాయకుడు రాహుల్ గాంధీ స్వయంగా ఎంపిక చేసి బరిలోకి దించిన మీనాక్షి నటరాజన్ రాజ్యసభ నామినేషన్ తిరస్కరణకు గురికావడం వెనుక.. తెలంగాణ కాంగ్రెస్‌కు చెందిన కీలక నేతలే వెన్నుపోటుకు పాల్పడ్డారనే పక్కా ఆధారాలు ఢిల్లీ పెద్దలకు చిక్కాయి. ఈ తీవ్రమైన క్రమశిక్షణా రాహిత్యంపై రాహుల్ గాంధీ అత్యంత ఆగ్రహంతో ఉన్నట్లు తెలుస్తోంది. వాస్తవ తెలంగాణ

కాంగ్రెస్ పార్టీ తెలంగాణ వ్యవహారాల ఇన్‌చార్జ్‌గా పనిచేసిన కీలక నేత, గాంధేయవాది మీనాక్షి నటరాజన్ అంటే రాహుల్ గాంధీ కోటరీలో అత్యంత నమ్మకమైన, విలువలతో కూడిన రాజకీయాలు చేసే సీనియర్ నాయకురాలిగా పేరుంది. ఆమె నామినేషన్‌ను తిరస్కరించడానికి బేస్‌గా మారిన తెలంగాణ పాత ప్రైవేట్ కంప్లైంట్ వివరాలను.. ఇక్కడి కాంగ్రెస్ నేతలే స్వయంగా బీజేపీకి లీక్ చేశారనే అంశంపై ఏఐసీసీ ఇప్పటికే ఒక ప్రత్యేక విచారణ కమిటీని రంగంలోకి దించింది. పూర్తిగా కాంగ్రెస్ అంతర్గత కుమ్ములాటలు, గ్రూపు రాజకీయాల వల్లనే పార్టీ జాతీయ స్థాయిలో ఇంతటి అవమానాన్ని ఎదుర్కోవాల్సి వచ్చిందని రాహుల్ గాంధీకి ప్రాథమికంగానే ఒక స్పష్టత వచ్చేసింది. తన సొంత ఎంపికపైనే దెబ్బకొట్టిన ఈ అంతర్గత శత్రువులను క్షమించే ప్రసక్తే లేదని ఆయన గట్టిగా భావిస్తున్నట్లు ఢిల్లీ వర్గాలు చెప్తున్నాయి. ఈ లీకేజీ వ్యవహారం కేవలం ఒక రాజ్యసభ సీటును కోల్పోవడం కాదు, రాహుల్ గాంధీ నాయకత్వానికే విసిరిన సవాల్‌గా ఢిల్లీ పెద్దలు చూస్తున్నారు. అందుకే, బాధ్యులపై చర్యలతో పాటు తెలంగాణ కాంగ్రెస్‌ను రూట్ లెవెల్ నుండి ప్రక్షాళన చేయాలని డిసైడ్ అయినట్టు ఢిల్లీ నుంచి సమాచారం.

### పీసీసీ చీఫ్ బాధ్యత తీసుకోవాల్సి ఉందా?

ఈ మొత్తం వ్యవహారంలో పార్టీ రాష్ట్ర అథారిటీగా ఉన్న మహేష్ కుమార్ గౌడ్ పాత్రపై తీవ్రమైన స్క్రూటినీ నడుస్తోందన్న గుసగుసలు వినిపిస్తున్నాయి. పీసీసీ అధ్యక్షుడిగా ఉండి కూడా రాష్ట్రంలో పార్టీ అంతర్గత సమాచారాన్ని, రహస్యాలను కాపాడటంలో, సొంత నేతలను కంట్రోల్ చేయడంలో పూర్తిగా విఫలమయ్యారనే బలమైన అభిప్రాయానికి హైకమాండ్ వచ్చినట్లు సమాచారం. ఫలితంగా, తెలంగాణలో పార్టీ వ్యవస్థను గాడిలో పెట్టేందుకు మహేష్ కుమార్ గౌడ్‌ను పక్కన పెట్టి.. గ్రూపులను అణచగల ఒక అత్యంత సీనియర్, పవర్‌ఫుల్ లీడర్‌ను టీపీసీసీ అధ్యక్ష పీఠంపై కూర్చోబెట్టడం దాదాపు ఖాయంగా కనిపిస్తోందని తెలుస్తోంది. ఈ మేరకు ఇప్పటికే ఏఐసీసీ బ్యాక్‌ఎండ్ వర్క్ కూడా ప్రారంభించినట్లు సమాచారం.



### మంత్రివర్గం సహా మొత్తం ప్రక్షాళన..

ఈ ప్రక్షాళన ప్రభావం కేవలం పార్టీ కమిటీలకే పరిమితం కాకుండా, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలోని కేబినెట్‌పై కూడా తీవ్రంగా పడబోతున్నట్లు తెలుస్తోంది. ముఖ్యంగా, ఖమ్మం జిల్లాకు చెందిన ఇద్దరు మంత్రులు, డిప్యూటీ సీఎం మధ్య సాగుతున్న భీకరమైన వర్గపోరు.. ఈ లీకేజీ వ్యవహారానికి ప్రధాన కారణమనే అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. ఈ జిల్లాల్లోని కొందరు మంత్రుల వెనుక ఉన్న ఒక బడా బిజినెస్ లాబీ.. కాంగ్రెస్‌లో ఉంటూనే సమాచారాన్ని బీజేపీకి చేరవేసే డబుల్ గేమ్ ఆడుతోందని, మీనాక్షి నటరాజన్ ఇష్యూలో కూడా ఆ వ్యాపారవేత్తల హస్తం స్పష్టంగా ఉందని నిఘా నివేదికలు చెప్తున్నాయి. దీంతో ఖమ్మం జిల్లాకు చెందిన హెవీ వెయిట్ మంత్రుల పోర్ట్‌ఫోలియోలను మార్చడం లేదా వారిపై కఠినమైన చర్యలు తీసుకోవడం ఖాయం అన్న అభిప్రాయాలను పార్టీ నేతలు వ్యక్తం చేస్తున్నారు.

### సమస్యలు పెరగకుండా జాగ్రత్తలు

మరోవైపు, ఈ సంక్షోభాన్ని ఒక సామాజిక సమీకరణాల మార్పుకు కూడా వేదికగా వాడుకోవాలని కాంగ్రెస్ అధిష్టానం ప్లాన్ చేస్తున్నట్లు తెలుస్తోంది. చాలా కాలంగా రాష్ట్రంలో వెనుకబడిన వర్గాల నుంచి వస్తున్న మంత్రివర్గ ప్రాతినిధ్య డిమాండ్‌ను నెరవేర్చడానికి.. ఈ లీకుల వ్యవహారంలో దొరికిపోయిన నాన్‌పెర్ఫార్మర్ల మంత్రులను కేబినెట్ నుండి తప్పించనున్నట్లు సమాచారం. అట్లా ఖాళీ అయ్యే స్థానాల్లో బీసీ నేతలకు, సీనియర్లకు చాన్స్ ఇవ్వబోతున్నారని తెలుస్తోంది. ఈ సర్జికల్ స్ట్రైక్ సమయంలో ప్రభుత్వం ఇబ్బంది పడకుండా ఉండేందుకు పార్టీని శాసించగల కొందరు అత్యంత పవర్‌ఫుల్ మంత్రులను ప్రస్తుతానికి టచ్ చేయకుండా.. కేవలం 'వాచ్ లిస్ట్' లో ఉంచి, తగిన సమయంలో వారి సంగతి తేల్చాలని ఏఐసీసీ భావిస్తోంది. మొత్తానికి, మధ్యప్రదేశ్‌లో తిరస్కరణకు గురైన మీనాక్షి నటరాజన్ నామినేషన్ ఎపిసోడ్, ఊహించని విధంగా తెలంగాణ కాంగ్రెస్‌లో ఒక పెను రాజకీయ భూకంపానికి దారితీసిందనేది ఇక్కడి రాజకీయ పరిణామాలు స్పష్టం చేస్తున్నాయి.



# జర్నలిజం సేవలకు గౌరవ డాక్టరేట్..

## -డాక్టర్ చేట్టబోయిన స్వామి ముదిరాజ్‌కు న్యూఢిల్లీలో అరుదైన గౌరవం



**కామారెడ్డి, వాస్తవ తెలంగాణ న్యూస్ జూన్ 15:** కామారెడ్డి జిల్లా రాజంపేట మండలం కొండాపూర్ గ్రామానికి చెందిన ప్రముఖ జర్నలిస్టు, సామాజిక సేవకుడు డాక్టర్ చేట్టబోయిన స్వామి ముదిరాజ్‌కు గౌరవ డాక్టరేట్ లభించడం జిల్లాకు గర్వకారణంగా నిలిచింది. జర్నలిజం రంగంలో విశిష్ట సేవలతో పాటు సామాజిక సేవా కార్యక్రమాల్లో ఆయన చేసిన కృషిని గుర్తిస్తూ న్యూఢిల్లీలో నిర్వహించిన అంతర్జాతీయ స్థాయి కార్యక్రమంలో ఈ అరుదైన గౌరవాన్ని ప్రదానం చేశారు. మ్యాజిక్ బుక్ ఆఫ్ రికార్డ్స్ ఆధ్వర్యంలో ఫరీదాబాద్‌లో ఘనంగా నిర్వహించిన అవార్డుల ప్రదానోత్సవంలో దేశంలోని వివిధ రాష్ట్రాలకు చెందిన ప్రముఖులు, సామాజిక సేవకులు, విద్యావేత్తలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా డాక్టర్ చేట్టబోయిన స్వామి ముదిరాజ్‌కు జాతీయ పురస్కారంతో పాటు గౌరవ డాక్టరేట్‌ను ప్రముఖుల చేతుల మీదుగా అందజేశారు.జర్నలిజం రంగంలో ఎన్నో సంవత్సరాలుగా ప్రజా సమస్యలను వెలుగులోకి తీసుకురావడం, సామాజిక చైతన్య కార్యక్రమాలను ప్రోత్సహించడం, ప్రజలకు ఉపయోగపడే వార్తలను అందించడం ద్వారా ఆయన ప్రత్యేక గుర్తింపు పొందారు. గతంలో పలు ప్రముఖ దినపత్రికల్లో విలేకరిగా సేవలందించిన ఆయన ప్రస్తుతం సొంత పత్రికను నిర్వహిస్తూ ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేస్తున్నారు. అలాగే బీసీ సంఘం ఆధ్వర్యంలో కామారెడ్డి జిల్లా యూత్ అధ్యక్షుడిగా బాధ్యతలు నిర్వహిస్తూ యువత అభివృద్ధి, సామాజిక సంక్షేమం, విద్యా ప్రోత్సాహక కార్యక్రమాలు, పేదలకు సహాయ సహకారాలు అందించడం వంటి అనేక సేవా కార్యక్రమాలు చేపడుతున్నారు. సమాజానికి ఆయన అందించిన విశిష్ట సేవలను గుర్తించిన నిర్వాహకులు ఈ గౌరవ డాక్టరేట్‌ను ప్రదానం చేసినట్లు తెలిపారు.ఈ సందర్భంగా పలువురు ప్రజాప్రతినిధులు, జర్నలిస్టు మిత్రులు, సామాజిక కార్యకర్తలు, బీసీ సంఘ నాయకులు, గ్రామ పెద్దలు మరియు కొండాపూర్ గ్రామస్తులు డాక్టర్ చేట్టబోయిన స్వామి ముదిరాజ్‌కు హృదయపూర్వక అభినందనలు తెలిపారు. భవిష్యత్తులో కూడా సమాజ సేవ, జర్నలిజం రంగాల్లో మరిన్ని విజయాలు సాధించాలని ఆకాంక్షించారు. ఈ గౌరవం కామారెడ్డి జిల్లాకు, ముఖ్యంగా రాజంపేట మండలానికి ప్రత్యేక గుర్తింపును తీసుకువచ్చిందని వారు పేర్కొన్నారు.

# కోవిడ్-19 ముందస్తు అంచనా నమూనాలపై పరిశోధనకు పీహెచ్.డీ

**పటాన్ చెరు వాస్తవ తెలంగాణ న్యూస్** హైదరాబాదులోని గీతం స్కూల్ ఆఫ్ సైన్స్, గణిత, గణాంక శాస్త్ర విభాగం పరిశోధక విద్యార్థి బందు ఉప్పలయ్య డాక్టరేట్ కు అర్హత సాధించారు. 'కోవిడ్-19 వ్యాప్తి గతశీలత అంచనా: వివిధ దేశాలలో కేసుల సరళి, మరణాల కోసం హైబ్రిడ్ గణాంక-యంత్ర అభ్యాస విధానాల'పై ఆయన అధ్యయనం చేసి, సిద్ధాంత వ్యాసాన్ని సమర్పించారు. ఈ పరిశోధనకు మార్గదర్శనం వహిస్తున్న గీతం స్కూల్ ఆఫ్ సైన్స్ గణాంక శాస్త్ర విభాగం అసోసియేట్ ప్రొఫెసర్ డాక్టర్ డి. మల్లికార్జునరెడ్డి సోమవారం విడుదల చేసిన ప్రకటనలో ఈ విషయాన్ని వెల్లడించారు. ప్రొఫెసర్ రాధిక మామిడి ఈ సిద్ధాంత వ్యాసాన్ని మూల్యాంకనం చేసి, మౌఖిక పరీక్ష(వైవా వోస్)కు బాహ్య పరీక్షకురాలిగా వ్యవహరించినట్టు తెలిపారు. ఈ డాక్టరల్ పరిశోధన, పలు దేశాలలో కోవిడ్-19 కేసుల ధోరణులు, మరణాల అంచనాను మెరుగుపరచడానికి, గణాంక సాంకేతికతలను డీప్ లెర్నింగ్ పద్ధతులతో అనుసంధానించి అధునాతన ముందస్తు అంచనా నమూనాలను అభివృద్ధి చేయడంపై దృష్టి సారించినట్టు వివరించారు. ఈ అధ్యయనంలో, టగుచి పద్ధతిని ఉపయోగించి ఆప్టిమైజ్ చేసిన ARIMA, VAR, గాసియన్ ప్రాసెస్ విధానాలను లాంగ్ షార్ట్-టర్మ్ మెమరీ నెట్‌వర్కులతో కలిపి వినూత్న హైబ్రిడ్ నమూనాలను అభివృద్ధి చేసినట్టు తెలియజేశారు. భారతదేశం, అమెరికా, ఫ్రాన్స్ నుంచి సేకరించిన కోవిడ్-19 మరణాల డేటాను ఉపయోగించి చేసిన తులనాత్మక విశ్లేషణలో, టెంపోరల్ కన్వల్యూషనల్ నెట్ వర్క్ మోడల్ అత్యధిక అంచనా కచ్చితత్వాన్ని సాధించిందని, సాంప్రదాయ గణాంక నమూనాల కంటే నిలకడగా మెరుగైన పనితీరును కనబరిచిందని వెల్లడైందని పేర్కొన్నారు.ఈ పరిశోధన అంటువ్యాధుల అంచనా కోసం ఒక పటిష్టమైన, సాధారణీకరించదగిన చట్రాన్ని అందిస్తోందని తెలిపారు. ప్రజారోగ్యం, పర్యావరణ శాస్త్రం, ఆర్థిక శాస్త్రం వంటి రంగాలలో దీనికి వినియోగించే అవకాశం ఉందన్నారు. ఎందుకంటే, ఈ రంగాలలో సమాచారంతో కూడిన నిర్ణయాలు తీసుకోవడానికి కచ్చితమైన అంచనాలు చాలా అవసరమని తెలిపారు.డాక్టర్ ఉప్పలయ్య సిద్ధాంత వ్యాసం పీహెచ్.డీ. పట్టాకు అర్హత సాధించడం పట్ల గీతం హైదరాబాదు అదనపు ఉపకులపతి ప్రొఫెసర్



డీ.ఎస్.రావు, గీతం రెసిడెంట్ డైరెక్టర్ డీవీవీఎస్ఆర్ వర్మ, స్కూల్ ఆఫ్ సైన్స్ డైరెక్టర్ డాక్టర్ ఎం.రెజా, గణిత, గణాంక శాస్త్ర విభాగాధిపతి డాక్టర జాదవ్ గణేష్, పలు విభాగాల అధిపతులు, అధ్యాపకులు, సిబ్బంది తదితరులు అభినందించినట్టు ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

# అంతర్జాతీయ స్థాయిలో ప్రతిభ చాటిన బిందును అభినందించిన ఎమ్మెల్యే చింత ప్రభాకర్



**సంగారెడ్డి వాస్తవ తెలంగాణ న్యూస్** భూటాన్‌లో ఇటీవల నిర్వహించిన అత్యాపత్యా అంతర్జాతీయ పోటీలలో ప్రతిభ కనబరిచి రాష్ట్రానికి, జిల్లాకు గుర్తింపు తీసుకువచ్చిన ఇస్మాయిల్ ఖాన్‌పేట గ్రామానికి చెందిన నేనావత్ బిందును సంగారెడ్డి ఎమ్మెల్యే చింత ప్రభాకర్ అభినందించారు.ఎమ్మెల్యే చింత ప్రభాకర్ ను కుటుంబ సభ్యులతో కలసి బిందు కలిశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, అంతర్జాతీయ స్థాయిలో విజయం సాధించి రాష్ట్రం, జిల్లా ఖ్యాతిని మరింత పెంచిన బిందు కృషి యువతకు ఆదర్శమని పేర్కొన్నారు. భవిష్యత్తులో మరిన్ని విజయాలు సాధించాలని ఆకాంక్షిస్తూ, అవసరమైన సహకారం అందిస్తామని హామీ ఇచ్చారు.అంతర్జాతీయ వేదికపై ప్రతిభ చాటిన బిందును ఎమ్మెల్యే శాలువాతో సత్కరించి అభినందనలు తెలిపారు.ఈ కార్యక్రమంలో మాజీ జడ్పీటీసీ మనోహర్ గౌడ్, మండల పార్టీ అధ్యక్షుడు చక్రపాణి తదితరులు పాల్గొన్నారు.

# నూతన ద బేక్ హౌస్ స్వీట్ షాప్ ను ప్రారంభించిన బండి రమేష్



**కూకట్‌పల్లి వాస్తవ తెలంగాణ న్యూస్** గాజుల రామారంలో బాబు మహేష్ నరేష్ అభినయ్ ఆధ్వర్యంలో నూతనంగా ఏర్పాటుచేసిన ద బేక్ హౌస్ స్వీట్ షాప్ ను సోమవారం టిపిసిసి ఉపాధ్యక్షుడు, కూకట్‌పల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ , తెలంగాణ రాష్ట్ర కమ్మ కార్పొరేషన్ చైర్మన్ బండి రమేష్ ముఖ్యఅతిథిగా విచ్చేసి ప్రారంభించారు.ఈ సందర్భంగ బండి రమేష్ మాట్లాడుతు, వినియోగదారులు నచ్చేలా మెచ్చేలా వ్యాపారం నిర్వహిస్తే వారి మనసులను గెలుచుకోవచ్చని పేర్కొన్నారు. కార్యక్రమంలో నాయకులు గొట్టిముక్కల వెంకటేశ్వరరావు, కొప్పిశెట్టి దినేష్ కుమార్, యాకనారాయణ, వినోద్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మార్వో సరస్వతి కు వినతి పత్రం అందజేసిన బిజెపి సంగారెడ్డి జిల్లా కౌన్సిల్ సభ్యులు బలరాం



**రామచంద్రపురం వాస్తవ తెలంగాణ న్యూస్** రామచంద్రపురం ఎమ్మార్వో కార్యాలయంలో ఎమ్మార్వో సరస్వతి కు వినతి పత్రం అందజేసిన బిజెపి సంగారెడ్డి జిల్లా కౌన్సిల్ సభ్యులు శ్రీ బాలాజీ ఫౌండేషన్ చైర్మన్ బలరాం. కళాశాలలు, ప్రారంభమవుతున్న నేపథ్యంలో కుల, ఆదాయ, మరియు నివాస,ధృవపత్రాలు త్వరితగతిన అందించాలని అందించడం వలన వారికి "స్కాలర్షిప్" మరియు ఇతర అవసరలకు సౌలభ్యంగా ఉంటుందని, దాని దృష్టిలో పెట్టుకొని జాప్యం జరగకుండా త్వరితగతిన విద్యార్థిని విద్యార్థులకు ధృవపత్రాలు అందించాలని కోరడం జరిగింది. ఎమ్మార్వో సానుకూలంగా స్పందించారు. ఈ కార్యక్రమంలో పటాన్ చెరు నియోజకవర్గం జనసేన సోషల్ మీడియా కోఆర్డినేటర్ అఖిల్, బిజెపి సీనియర్ నాయకులు మల్లేష్, తుకారం,సతీష్, విజయ్,ఆదర్శ్, తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా రాష్ట్ర బీఆర్ఎస్ మహిళా నాయకురాలు కాట సునీత జన్మదిన వేడుకలు

**అమీన్ పూర్ వాస్తవ తెలంగాణ న్యూస్** సంగారెడ్డి జిల్లా పటాన్ చెరు నియోజకవర్గం అమీన్ పూర్ డివిజన్ పరిధిలో తమ బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో ఆదివారం నాడు తమ అభిమానులు, నాయకులు,మహిళలు, కార్యకర్తలు మధ్యన తన జన్మదిన వేడుకలు ఘనంగా జరుపుకున్న బీఆర్ఎస్ మహిళా రాష్ట్ర నాయకురాలు కాటా సునీత రాజేష్ గౌడ్. ఈ సందర్భంగా తమ అభిమానులు నాయకులు శాలువాలు, పూలమాలతో సన్మానించి ఘనంగా సత్కరించి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా తమ అభిమానులు మాట్లాడుతూ తనదైన శైలిలో ఆమీన్ పూర్ లో అనేక సాంస్కృతిక కార్యక్రమాలు, సేవా కార్యక్రమాలు మరియు బతుకమ్మ,దసరా కాటా సునీత రాజేష్ గౌడ్ ఆధ్వర్యంలో తన సొంత నిధులతో అమీన్ పూర్ లో ఘనంగా నిర్వహించి ప్రజలపై తమకున్న




అభిమానాన్ని చాటుకున్నారు. అలాగే మహిళలకు ప్రత్యేక ప్రాధాన్యతను ఇస్తూ మహిళా దినోత్సవ వేడుకలు కాటా సునీత రాజేష్ గౌడ్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారని వారు తెలిపారు. ఇలా అనేక సేవా కార్యక్రమాలు చేపడుతూ ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉండే నాయకురాలిగా సునీతమ్మ నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో ఇలాంటి ఇటువంటి జన్మదిన వేడుకలు మరెన్నో జరుపుకోవాలని వారు ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మహిళలు, నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.





# గ్లామర్ షోకి దూరం

## • ఆధ్యాత్మిక చింతనలో శ్రీనిధి

కేజీఎఫ్' సినిమాలతో దేశవ్యాప్తంగా గుర్తింపు తెచ్చుకున్న అందాల నటి శ్రీనిధి శెట్టి, గ్లామర్ ప్రపంచంలో ఉంటూనే తనకంటూ ఒక ప్రత్యేకమైన దారిని ఎంచుకున్నారు. ఇతర హీరోయిన్లలాగా లేట్ నైట్ పార్టీలు, పబ్ ఈవెంట్లలో ఆమె అస్సలు కనిపించరు. దానికి బదులుగా, మహాశివరాత్రి వంటి పర్వదినాల్లో ఈశా ఫౌండేషన్ వంటి ఆధ్యాత్మిక వేడుకల్లో పాల్గొంటూ తన భక్తిని చాటుకుంటారు. సెలబ్రిటీ హోదా ఉన్నా కూడా చాలా సింపుల్ గా ఉండే ఆమె మనస్తత్వం ఇప్పుడు అందరినీ ఆకట్టుకుంటోంది .

సినిమా ఇండస్ట్రీలో ఉంటే పబ్లిసిటీ కోసం నిరంతరం ఏదో ఒక ఈవెంట్లో మెరవాలి అనుకుంటారు. కానీ శ్రీనిధి శెట్టి మాత్రం తన వ్యక్తిగత జీవితాన్ని చాలా ప్రైవేట్‌గా ఉంచుకుంటారు. రంగుల ప్రపంచంలో ఉన్నప్పటికీ, ఆధ్యాత్మికతకు ప్రాముఖ్యత ఇస్తూ ప్రశాంతమైన జీవనాన్ని గడపడానికి ఆమె ఇష్ట పడతారు. అందుకే పబ్ లలో కంటే పుణ్యక్షేత్రాలలోనే ఆమె ఎక్కువగా కనిపిస్తుంటారు..

శ్రీనిధి బ్యాక్ గ్రౌండ్ చూస్తే చాలామంది ఆశ్చర్యపోతారు. మంగళూరుకు చెందిన ఈమె ఒక ఎలక్ట్రికల్ ఇంజినీర్. యాక్సెంచర్ వంటి పెద్ద కంపెనీలో సాఫ్ట్‌వేర్ ఉద్యోగం కూడా చేశారు. ఇక ఉద్యోగం చేస్తూనే మోడలింగ్ పై ఉన్న ఆసక్తితో 2016లో 'మిస్ సూపర్ నేషనల్' టైటిల్ గెలుచుకున్నారు. ఈ ఘనత సాధించిన రెండో దక్షిణ భారతీయురాలిగా ఆమె రికార్డు సృష్టించి, సినిమా ప్రపంచంలోకి అడుగుపెట్టారు.

### లక్కీ హీరోయిన్.. అన్నీ హిట్లే:

శ్రీనిధి శెట్టి తక్కువ సినిమాలు చేసినా, అవన్నీ పెద్ద విజయాలు సాధించడం విశేషం. దర్శకుడు ప్రశాంత్ నీల్ 'కేజీఎఫ్' కోసం ఆమెను ఎంచుకున్నప్పుడు అది ఎంతటి సంచలనం సృష్టిస్తుందో ఎవరూ ఊహించలేదు. రీనా దేశాయ్ పాత్రలో ఆమె నటనకు పాన్‌ఇండియా గుర్తింపు వచ్చింది. ఆ తర్వాత తమిళంలో విక్రమ్ సరసన 'కోబ్రా'తో హిట్ కొట్టి, ఇటీవల తెలుగులో 'హిట్ 3' తో మరో భారీ విజయాన్ని తన ఖాతాలో వేసుకున్నారు. ఇక గత ఏడాది తెలుసు కదా మూవీ తో అలరించారు.



# కోలీవుడ్‌లో గులాబీ బాల

ట్రెడిషనల్ లెహంగాలో ఆచర్ గ్లామర్ షో

తమిళంలో సిద్దార్థ్‌తో కలిసి 3 బిహెచ్ కె చిత్రంతో తమిళ చిత్రసీమలో టి చైత్ర ఆచర్ అరంగేట్రం చేసిన కన్నడ నటి చైత్ర ఆచర్. శశికుమార్‌తో మరో తమిళ చిత్రంలో నటించింది. ప్రస్తుతం ఆమె చేతిలో మూడు తమిళ చిత్రాలు ఉన్నాయి.. అంతకు ముందు కన్నడంలోనూ నాలుగు చిత్రాలలో నటించి ఇప్పుడు తమిళ సినిమాలపై దృష్టి పెట్టింది.నటిగానే కాకుండా ఆచర్ గాయనీగా కూడా రాణిస్తున్నది. ఇక నటిగానే సోషల్ మీడియాలో యాక్టివ్ ఉంటున్న ఈ నటి అభిమానుల కోసం కొత్త కొత్త ఫోటో షూట్ ల ఫోటోలను పోస్ట్ చేస్తున్నది. తాజాగా గులాబీ రంగు లెహంగాలో మెరుపులు మెరిపించింది. టర్కోయిస్ దుపట్టాలో ఆచర్ ఈ అవుట్‌డోర్ ఫోటోషూట్‌లో మంత్రముగ్ధులను చేసేలా కనిపిస్తున్నది. క్లిష్టమైన ఆభరణాలు, మాంగ్ టిక్కా , హుందాగా ఉన్న హావభావాలతో, ఆమె సాంప్రదాయ చక్కదనాన్ని ఆధునిక ఆకర్షణతో పరిపూర్ణంగా మేళవించింది. ప్రస్తుతం ఈ ఫోటోలు సోషన్ మీడియాలో ట్రెండింగ్ అవుతున్నాయి..



# మా ఇంటి బంగారంలో కుందనపు బొమ్మ

ప్రమోషన్‌లో అదరగొడుతున్న సమంత

తెలుగింటి ఆడపడుచులా మరోసారి తెలుగు లోగిళ్ళలో ఒదిగిపోవడానికి సిద్ధమయ్యింది సమంత. మా ఇంటి బంగారం అనే సినిమాతో జూన్ 19వ తేదీన థియేటర్లలో సందడి చేయడానికి సిద్ధమయింది. ఈ క్రమంలోనే వరుస ప్రమోషనల్ కార్యక్రమాలు చేపట్టిన ఈమె.. మరొకవైపు సోషల్ మీడియాలో కట్టు బొట్టుతో సంప్రదాయంగా కనిపిస్తూ తెలుగుదనం ఉట్టిపడేలా తెలుగువారిని ఆకట్టుకుంటోంది. ఈ క్రమంలోనే తాజాగా కుందనపు బొమ్మలా తయారయ్యి తన అందం, అభినయంతో ప్రేక్షకులను మెస్మరైజ్ చేస్తోంది. ఈ మేరకు ఇంస్టాగ్రామ్ వేదికగా పంచుకున్న ఈ ఫోటోలు అభిమానులను బాగా ఆకట్టుకుంటున్నాయి. ఇంస్టాగ్రామ్ వేదికగా చీరకట్టులో ఉన్న ఫోటోలను పంచుకుంది సమంత. చెక్స్ తో డిజైన్ చేసిన లైట్ గ్రీన్ కలర్ చీరకి రెడ్ కలర్ బోర్డర్ తో చక్కగా తీర్చిదిద్దారు. దీనికి కాంబినేషన్లో రెడ్ కలర్ బ్లౌజ్ ధరించింది ఈ ముద్దుగుమ్మ. బుట్ట కమ్మలను చెవులకు ధరించి, ముత్యాలతో డిజైన్ చేసిన చెంపచారలను పెట్టుకుంది. ఇక జుట్టును ఒక సైడ్ కి దువ్విన ఈమె తలలో పువ్వులు పెట్టుకొని చాలా సాంప్రదాయంగా కనిపించింది. మొత్తానికైతే సమంత షేర్ చేసిన ఈ ఇంస్టాగ్రామ్ ఫోటోలు అభిమానులను ఆకట్టుకోవడంతో కుందనపు బొమ్మ మా ముందుకు వచ్చి నిలుచుంది అంటూ కామెంట్లు చేస్తున్నారు. ప్రస్తుతం సమంత షేర్ చేసిన ఈ ఫోటోలు సోషల్ మీడియాలో వైరల్ గా మారుతునా,యి.

Editor, printer, published Owned by CHINTHALA RAMAKRISHNA Gummadidala (M&V) SANGAREDDY DIST TELANGANA State 502313 ph 8499902850/RNI NO:TELTEL/2022/81794